


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


గోవర్ధన్ నగర్‌లో నూతన రైతు బజార్ ప్రారంభం




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్   సంపుటి -14   సంచిక - 228   పేజీలు - 08   వెల - 05/-

శుక్రవారం 14-08-2026




## రాజధానికి రాజమార్గం
# సీడ్ యాక్సెస్

-స్టీల్ బ్రిడ్జి, సీడ్ యాక్సెస్ రోడ్డును ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- అమరావతి నిర్మాణంలో మొదటి మెట్టు
- ఐదు కాన్సెప్టులతో దేశం మెచ్చిన రాజధానిగా అమరావతి
- రాయపూడిలోని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవన సముదాయం పరిశీలన

అమరావతి, ఆగస్టు 13: సీడ్ యాక్సెస్ రహదారి ప్రారంభంతో రాజధాని అమరావతికి రాజమార్గం ఏర్పాటు అయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రాభివృద్ధిలో, అమరావతి నిర్మాణంలో ఇది మొదటి మెట్టు అని సీఎం స్పష్టం చేశారు. ఉండవల్లి వద్ద రాజధాని అమరావతిని విజయవాడ - మంగళగిరి - గుంటూరులతో కలిపే కలిపే ప్రధాన రహదారి సీడ్ యాక్సెస్ రోడ్డు ఈ-3ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. సీడ్ యాక్సెస్ రహదారిని అనుసంధానించేలా బకింగ్ హామ్ కాలువపై నిర్మించిన స్టీల్ బ్రిడ్జిలను కూడా సీఎం ప్రారంభించారు. వీటి ప్రారంభానికి సూచికగా ఉండవల్లి వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రులు పి.నారాయణ, నాదెండ్ల మనోహర్‌లతో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. రాయపూడి నుంచి వెంకటపాలెం- పెనుమాక మీదుగా ఉండవల్లి వరకూ సీడ్ యాక్సెస్ రహదారిని సీఆర్డీఏ నిర్మించింది. స్టీల్ బ్రిడ్జిలను ప్రారంభించటంతో రాజధాని నగరానికి మెరుగైన కనెక్టివిటీ వచ్చినట్టైంది. మూడో దశలో మణిపాల్ ఆస్పత్రి సమీపంలో జాతీయ రహదారి 16కు అనుసంధానించేలా ప్రణాళిక చేశారు. దీనికి రూ.1,519 కోట్ల వ్యయం కానుంది.

మిగతాది 2లో



# నిషేధిత జాబితాలోని భూముల
## హక్కుదారులు ఆందోళన చెందొద్దు: సీఎం

- 22ఏ భూములకు బై-నంబర్లు ఇచ్చి సమస్యలు పరిష్కరిస్తాం
- కూకట్‌పల్లిలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన
- పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం
- అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం





హైదరాబాద్, ఆగస్టు 13: నిషేధిత జాబితా (22ఏ)లో ఉన్న భూముల హక్కుదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. కోర్టు వివాదాల్లో ఉన్న భూములను పక్కనపెట్టి, మిగిలిన భూములకు సర్వే నంబర్ల వారీగా బై-నంబర్లు ఇచ్చి సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్ కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్లు (టవర్స్) నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు.

మిగతాది 2లో

## రాంచీలో అసెంబ్లీ ముట్టడికి యత్నం..
# తీవ్ర ఉద్రిక్తత..

● జేపీఎస్సీ, జేఎస్ఎస్సీ పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ విద్యార్థుల ఆందోళన ● పాత అసెంబ్లీ నుంచి కొత్త అసెంబ్లీ వైపు ర్యాలీ ● పోలీసులు, నిరసనకారుల మధ్య తీవ్ర ఘర్షణ



ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జీూజ), ఝార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (జీూజ) నిర్వహించిన పోటీ పరీక్షల్లో అక్రమాలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు జరిగాయంటూ ఆరోపిస్తూ రాంచీలో చేపట్టిన విద్యార్థుల ఆందోళన తీవ్ర రూపం దాల్చింది. నిరుద్యోగ అభ్యర్థులు పెద్ద ఎత్తున చేపట్టిన 'అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమం ఉద్రిక్తంగా మారడంతో...

మిగతాది 2లో

# ఖర్గేకు అవమానం..
## రాష్ట్రవ్యాప్త నిరసనలకు షర్మిల పిలుపు

● ఖర్గే పర్యటించిన స్థలాన్ని శుద్ధి చేయడంపై షర్మిల తీవ్ర ఆగ్రహం

● ఇది దళితుల వ్యక్తిత్వానికి జరిగిన అవమానమంటూ విమర్శ

● బీజేపీ కుల వివక్షకు, విభజన రాజకీయాలకు నిదర్శనమని ఆరోపణ



కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు అవమానం జరిగిందంటూ, బీజేపీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానిలో ఖర్గే పాల్గొన్న సభా ప్రాంగణాన్ని బీజేపీ, హిందుత్వ సంస్థలు గంగాజలంతో శుద్ధి చేయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది బీజేపీ కుల దురహంకారానికి, దళిత వ్యతిరేక విధానాలకు నిదర్శనమని ఆరోపిస్తూ రేపు (ఆగస్టు 14) రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చారు. ఈ ఘటనపై షర్మిల తీవ్రంగా స్పందించారు. "బీజేపీ చేసిన హవనం..

మిగతాది 2లో

# గతంలో కోర్టుకెళ్లిన మీరే..
## ఇప్పుడు అవే భూములను ఎలా వేలం వేస్తారు?

● రాయదుర్గం భూముల వేలం తక్షణమే ఆపాలని సీఎంకు హరీశ్ రావు లేఖ

● అవి వారసత్వ, వివాదాస్పద భూములని లేఖలో స్పష్టీకరణ

● గతంలో ఇదే భూముల కోసం కోర్టుకెక్కిన రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్



హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని అత్యంత విలువైన రాయదుర్గంలో 10.63 ఎకరాల వారసత్వ భూమి వేలాన్ని తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి టి. హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నేడు ఓ లేఖ రాశారు. ఆగస్టు 17, 21 తేదీల్లో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) నిర్వహించ తలపెట్టిన వేలాన్ని తీవ్రంగా ఖండించారు.

మిగతాది 2లో



## ఏనుగులు జీవవైవిధ్యానికి
# కాపలాదారులు..

● ప్రపంచ ఏనుగుల దినోత్సవంలో పాల్గొన్న పవన్ కల్యాణ్

● దేశంలో ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కి పెరిగిందన్న డిప్యూటీ సీఎం

● మానవ-ఏనుగుల సంఘర్షణను అరికట్టేందుకు కర్ణాటక ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నామని వెల్లడి

ఏనుగులు కేవలం అడవులకే పరిమితం కాకుండా జీవవైవిధ్యానికి కాపలాదారులుగా, దేశ సంస్కృతి, వారసత్వానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన ప్రపంచ ఏనుగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, వన్యప్రాణుల సంరక్షణ, మానవ-ఏనుగుల సంఘర్షణ నివారణపై కీలక వ్యాఖ్యలు చేశారు.

మిగతాది 2లో

## కర్నూలు జైలులో ఎమ్మెల్యే విరూపాక్షిని
# పరామర్శించిన జగన్

- చంద్రబాబు రెడ్ బుక్ పాలనతో ప్రతిపక్షాన్ని అణిచివేస్తున్నారని ఆరోపణ
- బాధితులే నిందితులుగా మారుతున్నారని, విరూపాక్షి ఘటనే ఉదాహరణ అన్న జగన్
- బీసీ, మైనారిటీ నేతలను లక్ష్యంగా చేసుకుని కేసులు పెడుతున్నారని విమర్శ
- తాను నాటిన తప్పుడు విత్తనాలే రేపు చంద్రబాబును చుట్టుకుంటాయని హెచ్చరిక



రాష్ట్రంలో అధికార దుర్వినియోగం ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టు ఘటనే నిలువెత్తు నిదర్శనమని వైసీపీ అధినేత జగన్ అన్నారు. కర్నూలు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న ఎమ్మెల్యే విరూపాక్షిని గురువారం ఆయన ములాఖత్‌లో భాగంగా కలిశారు. అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు 'రెడ్ బుక్' రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తాను ఇవాళ జైలుకు వస్తే తనను కూడా అవమానించే ప్రయత్నం చేశారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఒక మాజీ ముఖ్యమంత్రిగా వచ్చిన నన్ను లోపల కూర్చోబెట్టి ఫోటో తీయకుండా, గ్రిల్స్ బయట నిలబెట్టి ఫోటో తీశారు. ఇది చంద్రబాబు శాడిస్టిక్ మనస్తత్వానికి నిదర్శనం. మా హయాంలో పీపుల్ ఫ్రెండ్లీ పోలీస్ స్టేషన్లు తీసుకొస్తే, వీళ్లు అవమానించే సంస్కృతిని

మిగతాది 2లో

# తెలంగాణ
## స్మార్ట్ రేషన్ కార్డులు!

● ఆగస్టు 15 నుంచి తెలంగాణలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ● నకిలీలను అరికట్టేందుకు 9 రకాల భద్రతా ఫీచర్ల జోడింపు ● సంగారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అధికారిక ప్రారంభం ● క్యూఆర్ కోడ్, హోలోగ్రామ్, యూవీ లోగో వంటి అత్యాధునిక ఫీచర్లు ● ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెంచడమే లక్ష్యమని వెల్లడి



తెలంగాణలో రేషన్ కార్డుల దుర్వినియోగాన్ని అరికట్టడంతో పాటు నకిలీ కార్డులకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అత్యాధునిక భద్రతా ప్రమాణాలతో కూడిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేసేందుకు సిద్ధమైంది. మొత్తం తొమ్మిది రకాల సెక్యూరిటీ ఫీచర్లతో రూపొందించిన ఈ కార్డుల పంపిణీని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న ప్రారంభించనున్నారు. సంగారెడ్డి వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు.

మిగతాది 2లో

## పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!

- ఆరు చరణాల జాతీయ గేయం ఆలాపన
- ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సహా సభ్యుల హాజరు
- 'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ వచ్చిన కొద్ది రోజులకే ఘటన
- రాజ్యసభ కూడా 'వందేమాతరం'తోనే ముగింపు
- చివరి రోజు సైతం విపక్షాల నిరసనలు

2లో



పార్లమెంట్ చరిత్రలో గురువారం అరుదైన ఘట్టం చోటుచేసుకుంది. వర్షాకాల సమావేశాల చివరి రోజు లోక్‌సభ కార్యకలాపాలు తొలిసారి 'వందేమాతరం'తో ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సహా సభ్యులంతా సభలో ఉండగా ఆరు చరణాల

# రాజధానికి రాజమార్గం సీడ్ యాక్సెస్

స్టీల్ బ్రిడ్జిలతో పాటు సీడ్ యాక్సెస్ రహదారిని సీఎం కాలినడకన తిరిగి ఆసాంతం పరిశీలించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ... "రాష్ట్రాభివృద్ధి విజన్‌కు అమరావతి నగర నిర్మాణం మొట్టమొదటి సక్సెస్. తెలుగు జాతి గర్వపడేలా ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ నిర్మాణం జరిగింది. విభజన తర్వాత రాష్ట్రం నష్ట పోయింది. రాజధాని కూడా లేకుండా పోయింది. 25 పార్లమెంటు స్థానాల్లో మధ్యలో ఉన్న గుంటూరు జిల్లాలో రాజధాని పెట్టాలని ఆనాడు సంకల్పించాం. విస్తృత చర్చల తర్వాత మాపై విశ్వాసంతో రైతులు రాజధాని నిర్మాణం కోసం ముందుకు వచ్చి భూములు ఇచ్చారు. రాష్ట్ర రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులందరికీ పాదాభివందనం చేస్తున్నాను. రైతులది త్యాగం కాదు స్ఫూర్తి. సింగపూర్ అమరావతి బృహత్ ప్రణాళికను ఉచితంగా ఇచ్చి సహకరించింది. గత పాలకులు ప్రజలతో పాటు సింగపూర్ ప్రతినిధులను కూడా వేధింపులకు గురిచేశారు. ప్రభుత్వ కాంప్లెక్సు భవనాలు ప్రత్యేకంగా ఉండాలని ప్రముఖ ఆర్కిటెక్టులతో డిజైన్లు చేయించాం. కొందరు గ్రాఫిక్స్ అంటూ ఎగతాళి చేశారు. ఆ గ్రాఫిక్స్ నిజం అవుతుంటే ఎగతాళి చేసిన వాళ్లంతా తలలు దించుకోవాలి. అమరావతితో పాటు అన్ని ప్రాంతాలకూ అభివృద్ధి వికేంద్రీకరించేలా ప్రణాళికలు చేశాం. అసెంబ్లీలో రాజధాని 40 వేల ఎకరాలు కావాలన్న వ్యక్తి తర్వాత మూడు రాజధానులని మాట తిప్పేశాడు. 2019-24 మధ్య రైతుల ఉద్యమాన్ని చరిత్ర మర్చిపోదు. అమరావతితో పాటు రాష్ట్రం అంతటా అభివృద్ధి కావాలన్నదే నా ఆకాంక్ష. అమరావతిని ఆహ్లాదకరంగా ఉండేలా తీర్చిదిద్దుతున్నాం. "అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

లిరాజధాని నిర్మాణంలో ఐదు కాన్సెప్టులులి

"అమరావతి రాజధానికి రాజమార్గం సీడ్ యాక్సెస్ రోడ్డు అందుబాటులోకి వచ్చేసింది. నగర నిర్మాణంలో ఇది ప్రారంభం మాత్రమే. మూడో దశలో ఇది తాడేపల్లి వద్ద జాతీయ రహదారికి కనెక్టు అవుతుంది. అమరావతి రాజధాని పూర్తి కాలుష్య రహిత నగరంగా మారుతుంది. డీప్‌టెక్ క్యాపిటల్ గా దీనిని తయారు చేస్తున్నాం. ఐదు ముఖ్యమైన అంశాలతో రాజధాని నిర్మాణం చేపడుతున్నాం. నో పోల్స్, బ్లూ, గ్రీన్, గ్రీన్ ఎనర్జీ, క్వాంటం డీప్ టెక్ లాంటి ఐదు కాన్సెప్టులతో నిర్మాణం జరుగుతోంది. ఏఐ, క్వాంటం కంప్యూటర్ వ్యాలీగా అమరావతి మారుతుంది. టాప్ 5 నగరాల్లో ఒకటిగా తయారవుతుంది

అమరావతి, మంగళగిరి-తాడేపల్లి, గుంటూరు, విజయవాడ కార్పొరేషన్లు రాజధాని పరిధిలోనే ఉంటాయి. 190 కిలోమీటర్ల అవుటర్, 96 కిలోమీటర్ల ఇన్నర్ రింగురోడ్డు మంజూరు చేసిన కేంద్రానికి ధన్యవాదాలు. 2028 నాటికి భారత్ మెచ్చిన రాజధానిగా అమరావతిని ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తాం. సింధూ నాగరికత తరహాలోనే రాజధాని నగరంలో సీడ్ యాక్సెస్ రహదారులు నిర్మాణం జరుగుతున్నాయి. ఇక అమరావతి అన్ స్టాపబుల్. రాజధాని లో నిర్మిస్తున్న రోడ్డును అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నించారు. ఈ తరహా వ్యక్తులతో రాష్ట్రానికి చాలా ప్రమాదం. రాష్ట్రాభివృద్ధి కోసం నిర్దుష్టమైన లక్ష్యాలను పెట్టుకుంటున్నాం". అని సీఎం అన్నారు.

**జెండా- సాధించాల్సిన అజెండాతో సంకల్పం**

"2047 నాటికి ఏపీని స్వర్ణాంధ్ర చేయాలన్న సంకల్పం తీసుకున్నాం. ప్రజలు వ్యక్తులుగా మీరేం సంకల్పం తీసుకున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చేతిలో జాతీయ జెండా, మనస్సులో అజెండాతో సాధించాల్సిన లక్ష్యాన్ని సంకల్పం చేయండి. అనునిత్యం మీ సంకల్పాన్ని నెరవేర్చుకునే ఆలోచనలు చేస్తే రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి సాధ్యం అవుతుంది. మనకు స్వాతంత్ర్యం ఎందుకు వచ్చిందన్న అంశాన్ని అంతా మర్చిపోతున్నాం. జెండా వందనంతో పాటు దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టేలా ఆలోచనలు చేయటం ముఖ్యం. రైతులు, విద్యార్థులు, కార్మికులు, వ్యాపారులు ఎవరైనా తమ తమ స్థాయిల్లో కృషి చేయాలి. ప్రతీ ఇల్లు, వాణిజ్య సంస్థ పైనా జాతీయ జెండా ఎగరాలి. మండల, అసెంబ్లీ నియోజకవర్గాలు, జిల్లాల్లో తిరంగా ర్యాలీలు నిర్వహించాలి. ఓ ప్రజా ఉద్యమంగా తిరంగా ర్యాలీ జరగాలి. వచ్చే 21 ఏళ్లలో వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర కల సాకారం కావాలి. ఆ శక్తి సామర్థ్యాలను ప్రజలే అందించాలి. అమరావతి రాజధాని అభివృద్ధికి ప్రజలూ ఆలోచనలు పంచుకోవాలి. అమరావతి ఆర్థిక రాజధానిగా ఎదగాలి. "అని సీఎం అన్నారు. అనంతరం మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు తెనాలి శ్రవణ్ కుమార్, కొలికపూడి శ్రీనివాస్, ఎంపీ భాష్యం రామకృష్ణలతో కలిసి రాయపూడి వద్ద నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల భవన సముదాయాన్ని సీఎం పరిశీలించారు.

# గతంలో కోర్టుకెళ్లిన మీరే.. ఇప్పుడు అవే భూములను ఎలా వేలం వేస్తారు?



గతంలో ప్రభుత్వ భూములను పూర్వీకులు అందించిన జాతీయ సంపదగా అభివర్ణిస్తూ ఉద్వేగభరిత ప్రసంగాలు చేసిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాక అవే భూములను అమ్మకానికి పెట్టారంటూ హరీశ్ రావు వ్యాఖ్యానించారు. గచ్చిబౌలి, లగచర్ల, మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీ పరిసరాలు, రాయదుర్గం వంటి ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను అమ్మేయడానికి కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ భూముల నుంచి రాయదుర్గంలోని వారసత్వ రాతి ప్రదేశాల వరకు తెలంగాణ విలువైన ప్రజా ఆస్తులకు ప్రమాదం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. "వేలం వేయాలని ప్రతిపాదించిన రాయదుర్గం పాన్‌మక్తా గ్రామంలోని సర్వే నంబర్ 83ని ఇప్పటికే హెరిటేజ్ సైట్‌గా ప్రకటించారు. దీని యాజమాన్య హక్కులపై ఎస్బీఐ, వక్ఫ్ బోర్డు మధ్య న్యాయవివాదాలు కొనసాగుతున్నాయి. ఇలాంటి కేసులు పరిష్కారం కానప్పుడు థర్డ్ పార్టీ ప్రయోజనాలు కల్పించవద్దని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసింది" అని హరీశ్ రావు తన లేఖలో గుర్తుచేశారు.

ఇదే భూముల పరిరక్షణ కోసం 2020లో రేవంత్ రెడ్డి కోర్టులను ఆశ్రయించారని చెప్పారు. "అప్పుడు కోర్టుకెక్కిన మీరే, ఇప్పుడు సీఎం అయ్యాక వివాదాస్పద ఆస్తిపై థర్డ్ పార్టీ హక్కులు ఎలా కల్పిస్తారు?" అని ప్రశ్నించారు.

ఇదే సర్వే నంబర్‌లో గతంలో 6.2 ఎకరాలను ఎకరాకు రూ. 237 కోట్ల చొప్పున వేలం వేయగా, ఆ భూమిపై ఎస్బీఐ యాజమాన్య హక్కులను ప్రకటించిందని, ఈ అంశం ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో విచారణలో ఉందని హరీశ్ రావు తెలిపారు. ఈ కేసు తేలకుండానే, అదే సర్వే నంబర్‌లోని మరో 10.63 ఎకరాలను వేలం వేయడం పరిపాలనా విచక్షణను, ప్రభుత్వ నిబద్ధతను ప్రశ్నిస్తోందని విమర్శించారు.

భూమి యాజమాన్య హక్కులు చట్టబద్ధంగా తేలే వరకు ఎలాంటి వేలం, బదిలీ, రిజిస్ట్రేషన్ లేదా అభివృద్ధి కార్యకలాపాలు చేపట్టవద్దని ఆయన డిమాండ్ చేశారు. వారసత్వ ఆస్తికి సంబంధించిన రికార్డుల గల్లంతుపై విచారణ జరిపించాలని, వక్ఫ్ రికార్డుల మాయంపై స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. భవిష్యత్ తరాల కోసం ఈ విలువైన భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# కర్నూలు జైలులో ఎమ్మెల్యే విరూపాక్షిని పరామర్శించిన జగన్

"ఒక మాజీ ముఖ్యమంత్రిగా వచ్చిన నన్ను లోపల కూర్చోబెట్టి ఫోటో తీయకుండా, గ్రిల్స్ బయట నిలబెట్టి ఫోటో తీశారు. ఇది చంద్రబాబు శాడిస్టిక్ మనస్తత్వానికి నిదర్శనం. మా హయాంలో పీపుల్ ఫ్రెండ్లీ పోలీస్ స్టేషన్లు తీసుకొస్తే, వీళ్లు అవమానించే సంస్కృతిని తెచ్చారు" అని అన్నారు.

ప్రభుత్వాలు శాశ్వతం కాదని చంద్రబాబు గుర్తుంచుకోవాలని జగన్ హెచ్చరించారు. "ఈరోజు మీరు ఏ తప్పుడు విత్తనాలు నాటుతున్నారో, అవే రేపు మహావృక్షాలై మిమ్మల్ని రెండింతలుగా చుట్టుకుంటాయి. ఈ కక్ష సాధింపు రాజకీయాలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు" అని జగన్ హెచ్చరించారు. సమయం వేగంగా గడిచిపోతుందని, ఈ దుర్మార్గపు పాలనకు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడతారని ఆయన వ్యాఖ్యానించారు.

"ఈ వెన్నుపోటు పార్టీ పాలనలో బాధితులే నిందితులుగా మారుతున్నారు. దాడికి గురైన వారిపైనే కేసులు పెడుతున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని అక్రమంగా అరెస్టు చేస్తున్నారు. దీనికి విరూపాక్షి ఉదంతమే ప్రబల ఉదాహరణ" అని జగన్ పేర్కొన్నారు. ఆగస్టు 1న చిప్పగిరి మండలం సంగాల గ్రామంలో తమ పార్టీ కార్యకర్త గిరి తనపై దాడి జరుగుతోందని, రక్షించమని రాత్రి 7:45 గంటలకు ఎమ్మెల్యే విరూపాక్షికి ఫోన్ చేసి, వీడియోలు పంపాడని జగన్ ఆధారాలను చూపుతూ వివరించారు. వెంటనే ఎమ్మెల్యే స్థానిక ఎస్పైకి 7:47 గంటలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చినా పోలీసులు స్పందించలేదన్నారు. పైగా, కార్యకర్తను కాపాడటానికి వెళ్లిన ఎమ్మెల్యేపై దాడి చేశారని, ఆయన తమ్ముడి చేయి విరగ్గొట్టారని



ఆరోపించారు.

దాడికి గురైన విరూపాక్షి ఫిర్యాదును పోలీసులు తీసుకోకపోగా, అర్ధరాత్రి 2:45 గంటలకు వందల మంది పోలీసులు దొంగల్లా ఆయన ఇంటిపై పడి, తలుపులు, సీసీ కెమెరాలు ధ్వంసం చేసి, ఒక ఉగ్రవాదిని పట్టుకున్నట్లు అరెస్టు చేశారని జగన్ మండిపడ్డారు. గంటల వ్యవధిలోనే ఎమ్మెల్యేపై, ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు కలిపి మొత్తం 38 మందిపై మూడు వేర్వేరు అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారని తెలిపారు. ఒకే వ్యక్తి పేరును ఎఫ్ఐఆర్‌లో రెండుసార్లు చేర్చడం చూస్తే, కేసు ఎంత కట్టుకథో అర్థమవుతోందన్నారు.

ఈ ప్రభుత్వం బీసీ, మైనారిటీ వర్గాల నాయకత్వాన్ని అణిచివేసేందుకు కుట్ర చేస్తోందని జగన్ ఆరోపించారు. మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడి బైక్ యాక్సిడెంట్‌ను హత్యాయత్నంగా చిత్రీకరించడం, మాజీ ఎమ్మెల్యే ముస్తఫాపై కిడ్నాప్ కేసు పెట్టడం, కారుమూరు సునీల్‌పై అక్రమ కేసులు బనాయించడం వంటివి ఇందులో భాగమేనని విమర్శించారు.

# పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!



సమావేశాల చివరి రోజు లోక్‌సభ కార్యకలాపాలు తొలిసారి 'వందేమాతరం'తో ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సహా సభ్యులంతా సభలో ఉండగా ఆరు చరణాల జాతీయ గీతాన్ని ఆలపించారు. 'వందేమాతరం' ఆలాపన పూర్తయ్యాక లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడింది. రాజ్యసభ కూడా జాతీయ గేయంతోనే సమావేశాలను ముగించింది. దీంతో పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం నమోదైంది. 'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ కల్పించిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ గేయాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం, పాడకుండా నిరోధించడం నేరంగా పరిగణించేలా కొత్త చట్టం తీసుకొచ్చారు కేంద్ర హోంశాఖ జనవరి 28న 'వందేమాతరం' ఆలాపనపై మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రపతి రాక, త్రివర్ణ పతాక ఆవిష్కరణ, గవర్నర్ల ప్రసంగాలు వంటి సందర్భాల్లో ఆరు చరణాలు ఆలపించాలని అందులో సూచించింది. అయితే వర్షాకాల సమావేశాలు మాత్రం తీవ్ర రాజకీయ వేడితో సాగాయి. జులై 20న సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి పలు అంశాలపై అధికార, విపక్షాల మధ్య వాగ్వాదాలు జరిగాయి. సభా కార్యక్రమాలు పలుసార్లు స్తంభించాయి. చివరి రోజు కూడా విపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలోని మకర ద్వారం వద్ద బీజేపీ, విపక్షాలు వేర్వేరుగా నిరసనలు చేపట్టాయి. ఈ గందరగోళం మధ్యే 'వందేమాతరం'తో సభ ప్రారంభం కావడం ఈ సమావేశాల చివరి రోజుకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.

## నిషేధిత జాబితాలోని భూముల హక్కుదారులు ఆందోళన చెందొద్దు: సీఎం

(మొదటి పేజీ తరువాయి)



కూకట్‌పల్లి ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి శ్రీధర్‌బాబును సీఎం ఆదేశించారు. రోడ్లు, ఫ్లైఓవర్లు, చెరువుల పునరుద్ధరణ, విద్యాసంస్థలు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం తెలిపారు. కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్, కంటోన్మెంట్, ఎల్బీనగర్, ఉప్పల్ తదితర ప్రాంతాల్లో నిరుపేదలకు ఇళ్లు అందించే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. పేదల ఇళ్ల రిజిస్ట్రేషన్ చార్జీలను రద్దు చేయాలని మంత్రులకు సూచించారు. రాష్ట్రంలో ఉచిత విద్యుత్, సన్నబియ్యం, రూ. 500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని సీఎం వివరించారు. గత రెండేళ్లలో ప్రభుత్వ శాఖల్లో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్లేందుకు రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని, ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డులు!

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించి, సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యంగా పౌరసరఫరాల శాఖ ఈ నూతన కార్డులను అందుబాటులోకి తీసుకువస్తోంది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, ఈ కార్డులలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ అధికారిక సంతకం, తెలంగాణ ప్రభుత్వ అధికారిక హోలోగ్రామ్‌తో పాటు, స్పర్శతో గుర్తించేలా "గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ" అనే అక్షరాలు ఉంటాయి. సాధారణ ముద్రణతో నకిలీ చేయడానికి వీలులేని మైక్రోటెక్స్ట్, ప్రత్యేక కోణంలో చూసినప్పుడు మాత్రమే కనిపించే '+శీ+', 'హతీఅస్త్రఅఖశ్రీ' వంటి పదాలను కూడా ఇందులో పొందుపరిచారు. వీటితో పాటు, కాంతికి ఎదురుగా ఉంచినప్పుడు కనిపించే వాటర్‌మార్క్ లోగో, అతినీలలోహిత కాంతిలో మెరిసే ఇన్విజిబుల్ లోగో, కార్డు వివరాలను ధ్రువీకరించే ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, గిలోష్ ప్యాటర్న్ వంటి అత్యాధునిక సాంకేతికతను జోడించారు. కరెన్సీ నోట్లు, పాస్‌పోర్టుల తయారీలో అనుసరించే అత్యున్నత భద్రతా ప్రమాణాలను ఈ కార్డుల తయారీలోనూ పాటించడం ద్వారా నకిలీ కార్డుల ముద్రణను పూర్తిగా నిరోధించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.6 కోట్ల ఆహార భద్రత కార్డులు ఉండగా, వాటి ద్వారా 3.43 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారు. ఈ నూతన స్మార్ట్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు సక్రమంగా అందేలా చూడటమే తమ అంతిమ లక్ష్యమని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ఖర్గేకు అవమానం.. రాష్ట్రవ్యాప్త నిరసనలకు షర్మిల పిలుపు

(మొదటి పేజీ తరువాయి)

దళితుల వ్యక్తిత్వానికి జరిగిన హననం" అని ఆమె అభివర్ణించారు. దళితుల పట్ల వివక్ష చూపడమే బీజేపీ సిద్ధాంతమని, కులమతాల మధ్య విభేదాలు సృష్టించడం ఆ పార్టీ మనస్తత్వమని విమర్శించారు. రామ్ లీలా మైదానంలో ఖర్గే అడుగుపెట్టిన స్థలాన్ని శుద్ధి చేయడం బీజేపీ పాటిస్తున్న అంటరానితనానికి, అసమానతలకు అద్దం పడుతుందని ఆమె మండిపడ్డారు. ఇది సభ్యసమాజం సిగ్గుతో తలవంచుకోవాల్సిన చర్య అని, రాజ్యాంగ విలువలను తునాతునకలు చేసే ఈ రాక్షస చర్యను యావత్ దేశం ఖండిస్తోందని తెలిపారు. ఈ సిగ్గుమాలిన చర్యను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఉద్యమిస్తోందని, అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోనూ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు షర్మిల ప్రకటించారు. ఆగస్టు 14వ తేదీ సాయంత్రం ప్రతి జిల్లా కేంద్రంలో డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఆధ్వర్యంలో భారీ మార్చ్, సత్యాగ్రహం నిర్వహించాలని ఆమె పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ మార్చ్‌ను స్థానిక అంబేద్కర్ లేదా గాంధీ విగ్రహాల వద్ద ముగించి, ఖర్గేకు సంఘీభావంగా సత్యాగ్రహం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో డీసీసీ, బ్లాక్ కాంగ్రెస్ కమిటీలు, పార్టీ అనుబంధ విభాగాలు, నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని షర్మిల కోరారు. ఇటువంటి వివక్ష, విభజన కుట్రలను దేశ ప్రజలు సహించబోరని బీజేపీకి శక్తివంతమైన సందేశం పంపాలని ఆమె పిలుపునిచ్చారు.

## ఏనుగులు జీవవైవిధ్యానికి కాపలాదారులు..

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం వల్ల, 2014 నుంచి ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కు పెరిగిందని, అలాగే 150 ఏనుగుల కారిడార్లను గుర్తించి రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 132 నుంచి 142 వరకు అడవి ఏనుగులు ఉన్నాయని వెల్లడించారు. పలమనేరు, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో ప్రధాన సమస్యగా మారిన మానవ-ఏనుగుల సంఘర్షణను అరికట్టేందుకు కర్ణాటక ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా కర్ణాటక నుంచి నాలుగు కుంకీ ఏనుగులను తీసుకువచ్చి ముసలివాగు వద్ద ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, వీటి సహాయంతో 50కి పైగా ఆపరేషన్లు నిర్వహించి మానవ మరణాలను 70 శాతం వరకు తగ్గించగలిగామని స్పష్టం చేశారు. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'హనుమాన్' కార్యక్రమంలో భాగంగా ర్యాపిడ్ రెస్పాన్స్ వాహనాలతో పాటు ఏడు ప్రత్యేక వన్యప్రాణుల అంబులెన్స్‌లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. వీటి ద్వారా ఇప్పటివరకు 200కు పైగా వన్యప్రాణులను రక్షించడంతో పాటు 30కి పైగా ప్రత్యేక ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఏనుగుల సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరి భాగస్వామ్యంతో ఒక ప్రజా ఉద్యమంగా మారాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## రాంచీలో అసెంబ్లీ ముట్టడికి యత్నం.. తీవ్ర ఉద్రిక్తత..

పోలీసులు ఏకంగా 600 మంది ఆందోళనకారులపై కేసులు నమోదు చేశారు. ఉద్రిక్తతకు



దారితీసిన ఘటనలు: జేపీఎస్సీ, జేఎస్ఎస్‌సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, వివాదాస్పద పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది విద్యార్థులు రాంచీలోని పాత అసెంబ్లీ భవనం నుంచి కొత్త అసెంబ్లీ భవనం వైపు మార్చ్ చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తోసుకుని ముందుకు వెళ్లేందుకు విద్యార్థులు యత్నించడంతో తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఆందోళనకారులను అడ్డుకోవడానికి పోలీసులు లాఠీఛార్జ్, వాటర్ క్యానన్లు, పదే పదే టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. ఈ ఘర్షణలో పలువురు విద్యార్థులతో పాటు భద్రతా సిబ్బందికి కూడా గాయాలయ్యాయి. ఈ క్రమంలో, అసెంబ్లీ వద్ద జరిగిన హింస, విధ్వంసం, శాంతిభద్రతల విఘాతంపై పోలీసులు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి ముందస్తు అనుమతి లేకుండా ఆందోళన నిర్వహించడం, పోలీసులపై రాళ్లు రువ్వడం వంటి తీవ్ర ఆరోపణలతో 100 మంది కీలక నాయకులతో పాటు మరో 500 మంది విద్యార్థులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## నంద్యాల తెలుగంగ బిల్డింగ్ మరమ్మత్తుల కోసం మంత్రి ఎన్ఎండి. ఫరూక్ కి వినతిపత్రం సమర్పించిన సిబ్బంది.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాలలోని తెలుగంగ ప్రాజెక్ట్ కార్యాలయ భవన మరమ్మత్తు పనులను త్వరితగతిన చేపట్టాలని కోరుతూ గురువారం నంద్యాలలోని మంత్రి





క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి తెలుగంగ కార్యాలయ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ ను కలసిన సిబ్బంది, తెలుగంగ బిల్డింగ్ ప్రస్తుత పరిస్థితిని, అత్యవసరంగా చేపట్టాల్సిన మరమ్మత్తుల వివరాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. భవన నిర్వహణ లేకపోవడంతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, అవసరమైన నిధులు మంజూరు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి భవన మరమ్మత్తుల ప్రక్రియ త్వరలోనే పూర్తయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగంగ కార్యాలయ సిబ్బంది అర్జున్ నాయక్, వై . యన్.వి.ప్రసాద్, నాగమల్లేశ్వరరావు, త్రిలోచన్, బాబు, వెంకటన్న, శాస్త్రి, కిషోర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దానం చేయండి... ప్రాణదాతలు కాండి!

### కర్నూలు కలెక్టరేట్ ఎదుట జన విజ్ఞాన వేదిక అవగాహన ప్రదర్శన





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మరణానంతరం అవయవ దానం, శరీర దానం చేయడం ద్వారా మరొకరికి నూతన జీవితాన్ని ప్రసాదించవచ్చని జన విజ్ఞాన వేదిక (జీఎఎ) కర్నూలు జిల్లా కార్యదర్శి, అడ్వకేట్ బి. శ్రీరాములు తెలిపారు. ప్రపంచ అవయవదాన దినోత్సవం (ఆగస్టు 13) పురస్కరించుకుని జెవివి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రత్యేక అవగాహన ప్రదర్శన నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి లేదా మరణించిన దాత ఇచ్చే గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు, కళ్లు, చర్మం వంటి అవయవాల ద్వారా సుమారు 8 మంది ప్రాణాలు కాపాడవచ్చని పేర్కొన్నారు. సమాజంలో అన్ని దానాల కంటే అవయవ దానం, వైద్య పరిశోధనలకు ఉపయోగపడే శరీర దానం అత్యంత మహోత్తరమైనవని వివరించారు. నిజమైన మానవ శరీరంపై పరిశోధన చేయడం ద్వారానే వైద్య విద్యార్థులు ఉత్తమ వైద్యులుగా మారతారన్నారు. జెవివి జాతీయ ఉపాధ్యక్షులు మహమ్మద్ మియా మాట్లాడుతూ.. మరణించిన వెంటనే అవయవాలను సేకరించి ఇతరులకు అమర్చవచ్చని, మిగిలిన శరీరాన్ని మెడికల్ కాలేజీ రీసెర్చ్ కోసం ఉపయోగించవచ్చని తెలిపారు. శరీరదానం ద్వారా మరణానంతరం కూడా మరొకరి రూపంలో జీవించవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి బి. సురేష్ కుమార్, నాయకులు ప్రతాపరెడ్డి, శేషాద్రి రెడ్డి, యోహాన్, వినోద్, గురునాథ ఆచారి, వీరేష్, రామాంజనేయులు, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి ఇంట్లో అల్పాహార సమావేశం.





పల్లె వెలుగు న్యూఢిల్లీ. న్యూ ఢిల్లీలో కేంద్రభారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ నివాసంలో గురువారం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు నేతృత్వంలో నిర్వహించిన అల్పాహార సమావేశంలో సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి పాల్గొన్నానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజధాని అమరావతి గురించి కూడా చర్చించే అవకాశం లభించిందనీ. అమరావతి అభివృద్ధి, ప్రాధాన్యతను వివరించే పుస్తకాలను పార్లమెంట్ సభ్యులకు అందజేయడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## యుద్ధనౌక నుంచి సముద్రంలోకి దూకి.. అమెరికా నావికుల ఆత్మహత్యాయత్నం..!

పశ్చిమాసియా ఘర్షణలు ప్రపంచ దేశాలను ఇంధన సంక్షోభంలోకి నెడితే.. యుద్ధరంగంలోని సైనికులకు మానసిక క్షోభ మిగుల్చుతున్నట్లు కనిపిస్తోంది. గల్ఫ్ జలాల్లో కొన్ని నెలలపాటు యుద్ధ నౌకల్లో విధులు నిర్వర్తిస్తోన్న సైనికులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

# గోవర్ధన్ నగర్‌లో నూతన రైతు బజార్ ప్రారంభం

- మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులకు గిట్టుబాటు ధర
- రూ. 54.52 లక్షలతో నూతన రైతు బజార్ నిర్మాణం
- ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రైతులు తమ పంట ఉత్పత్తులను దళారీల ప్రమేయం లేకుండా నేరుగా వినియోగదారులకు విక్రయించుకుని గిట్టుబాటు ధర పొందేందుకే ప్రభుత్వం రైతు బజార్లను అందుబాటులోకి తెస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. పాణ్యం నియోజకవర్గం, కల్లూరు మండలం గోవర్ధన్ నగర్‌లో రూ. 54.52 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు బజార్‌ను స్థానిక ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌లతో కలిసి గురువారం కలెక్టర్ ప్రారంభించారు.

**కలెక్టర్ వ్యాఖ్యలు:**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రస్తుతం ఐదు రైతు బజార్లు పనిచేస్తున్నాయని, మరో నాలుగు రైతు బజార్ల ఏర్పాటుకు భూమి కేటాయింపు పూర్తయిందని తెలిపారు.

మౌలిక వసతులు: గోవర్ధన్ నగర్ రైతు బజార్‌లో 34 స్టాళ్లను అందుబాటులోకి తెచ్చామన్నారు. స్టాళ్ల కేటాయింపులో రైతులకు తొలి ప్రాధాన్యత, ఆ తర్వాత స్వయం సహాయక సంఘాల (వాం+) సభ్యులకు అవకాశమిస్తామని స్పష్టం చేశారు. మరుగుదొడ్లు, ఆర్ఓ (వాా) ప్లాంట్లు, ఇతర మరమ్మతులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.

స్పష్టమైన ధరల పట్టిక: రైతు బజార్లలో ప్రభుత్వం నిర్ణయించిన ధరల బోర్డులను స్పష్టంగా ప్రదర్శించి, అదే ధరలకు కూరగాయలు విక్రయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనివల్ల రైతులకు మంచి ధర దక్కడంతో పాటు, వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలు రీజనబుల్ ధరలకే లభిస్తాయని పేర్కొన్నారు.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ, 2014-19 మధ్యలోనే అప్పటి ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి సహకారంతో ఈ స్థలాన్ని పరిరక్షించి రైతు బజార్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు గుర్తుచేశారు.

గోవర్ధన్ నగర్, ముజఫర్ నగర్ మరియు చిన్నటేకూరు పరిసర ప్రాంతాల ప్రజలు, రైతులు ఇకపై కూరగాయల కోసం సీ-క్యాంప్ రైతు బజార్ వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే ఈ సదుపాయం అందుబాటులోకి వచ్చిందన్నారు.



అధునాతన వసతులతో సీ-క్యాంప్ రైతు బజార్ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ. 6 కోట్లు మంజూరు చేశారని, ప్రస్తుతం ఆ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

దళారుల అరికట్టేందుకు కఠిన చర్యలు: జెసి నూరుల్ ఖమర్

జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ.. రైతుల పేరుతో దళారులు, హోల్‌సేల్ వ్యాపారులు రైతు బజార్లలో జొరబడకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. స్థానిక రైతులు తమ ఉత్పత్తులను నేరుగా ఇక్కడికి తీసుకువచ్చి విక్రయించుకునేలా అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించాలని కోరారు.

కార్యక్రమంలో పాల్గొన్నవారు:

ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ఏడీ ఏ. నారాయణమూర్తి, మార్కెట్ యార్డ్ అధికారి రఘురాం రెడ్డి, సెక్రెటరీ ఆర్. జయలక్ష్మి, నంద్యాల ఏడీ రెహమాన్, పాణ్యం సెక్రెటరీ రెహమాన్, తహసీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విస్తృత ప్రచారం ద్వారా ప్రతి ఒక్కరిలో అవయవదానంపై అవగాహన కల్పించాలి: రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.

ఆగస్టు 13 'ప్రపంచ అవయవదాన దినోత్సవం' సందర్భంగా రెడ్ క్రాస్ అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ.
అవయవ దానానికి అంగీకార పత్రం అందజేసి, సెల్ఫీ పాయింట్ వద్ద సందేశమిచ్చిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.






పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. సమాజంలో ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరిలో అవయవదానంపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. ఆగస్టు 13 'ప్రపంచ అవయవదాన దినోత్సవం' పురస్కరించుకుని రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ముద్రించిన ప్రత్యేక అవగాహన పోస్టర్లను నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయం నందు మంత్రి ఫరూక్ గురువారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు లేదా అనుకోని పరిస్థితుల్లో 'బ్రెయిన్ డెడ్' కు గురైన వ్యక్తుల నుంచి సేకరించిన అవయవాల ద్వారా దాదాపు ఎనిమిది మంది బాధితుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపవచ్చని తెలిపారు. ఇటువంటి మహత్తరమైన కార్యక్రమంపై సమాజంలో ప్రచారం ఊపందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెడ్ క్రాస్ వారు ఏర్పాటు చేసిన 'ఐ సపోర్ట్ ఆర్గాన్ డొనేషన్' సెల్ఫీ పాయింట్ వద్ద మంత్రి ఫరూక్ స్వయంగా ఫోటో దిగి, అవయవదానం ప్రాముఖ్యతపై సందేశాన్ని ఇచ్చారు. అనంతరం తానూ అవయవదానం చేయడానికి అంగీకరిస్తూ, సంబంధిత అంగీకార పత్రాన్ని (కాన్సెంట్ ఫారం) పూర్తి చేసి రెడ్ క్రాస్ ప్రతినిధులకు అందజేశారు. అవయవ దానంపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు నిరంతరం కృషి చేస్తున్న రెడ్ క్రాస్ యాజమాన్యాన్ని, సభ్యులను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ బాబన్, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, కమిటీ సభ్యులు ఉస్మాన్ బాషా, డి.ఎఫ్.ఓ. అబ్దుల్, నంద్యాల టిడిపి మండల కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి , మాజీ కౌన్సిలర్లు కొండారెడ్డి, అజ్మీర్ , అయ్యలూరు త్రిలింగేశ్వర్ రెడ్డి, ఎం కృష్ణాపురం శేఖర్ రెడ్డి , గుద్దేటి వెంకటేశ్వర్లు, ప్రసాద్ రెడ్డి తదితర ముఖ్య నేతలు, సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీశైలం జలాశయం నీటిని సంరక్షించాలి... రాయలసీమ చెరువులను నింపాలి.

- తాగునీటి భద్రత, లైఫ్ సేవింగ్ ఇరిగేషన్ తో ఆరుతడి పంటల రక్షణ కల్పించాలి.
- నంద్యాల జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. శ్రీశైలం జలాశయంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న కృష్ణా జలాలను సమర్థవంతంగా వినియోగించి రాయలసీమ తాగునీటి భద్రత, చెరువుల నింపుదల, ఆరుతడి పంటల రక్షణకు తక్షణ కార్యాచరణ చేపట్టాలని నంద్యాల జిల్లా కలెక్టర్ కి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు బుధవారం నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎల్‌నినో ప్రభావంతో రాయలసీమలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, శ్రీశైలం జలాశయంలోని నీటిని భవిష్యత్ తాగునీటి అవసరాల కోసం సంరక్షించాలని, అవసరాలను పరిగణనలోకి



తీసుకోకుండా విద్యుత్ ఉత్పత్తి కోసం నీటిని దిగువకు విడుదల చేసి జలాశయాన్ని ఖాళీ చేయకుండా నీటి విడుదలను క్రమబద్ధీకరించాలని కోరారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని 74 చెరువులకు హంద్రీ--నీవా ద్వారా నీరు అందించడం, కేసీ కెనాల్ ఆయకట్టు పరిధిలోనిచెరువులను నింపడం, కృష్ణగిరి రిజర్వాయర్ నుంచి హంద్రీ నదికి సాధ్యమైన మేరకు నీటిని మళ్లించడం వంటి చర్యలను తక్షణమే చేపట్టాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం సాగులో ఉన్న ఆరుతడి పంటలను కాపాడేందుకు కనీసం ఒకటి, అవసరమైతే రెండు "లైఫ్ సేవింగ్ ఇరిగేషన్" తడులు అందించాలని కోరారు. ఇది అదనపు సాగునీటి డిమాండ్ కాదని, రైతులు ఇప్పటికే పెట్టిన పెట్టుబడిని కాపాడేందుకు అవసరమైన అత్యవసర చర్య అని స్పష్టం చేశారు. "శ్రీశైలం జలాశయంలో నీరు ఉన్నప్పుడే రాయలసీమను కాపాడే చర్యలు చేపట్టాలి. జలాశయం ఖాళీ అయిన తర్వాత ఆందోళన చెందడం వల్ల ప్రయోజనం లేదు" అని దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. వినతిపత్రంలోని అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు సమితి ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యవర్గ సభ్యులు ఏరువ రామచంద్రరెడ్డి, పట్నం రాముడు, శివరామిరెడ్డి, రాము, శంకర్‌రెడ్డి, సుధాకర్‌రావు, కృష్ణమోహన్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి.

## ఓటర్ల జాబితాకు సంబంధించి అభ్యంతరాలు, క్లెయిమ్ ల పరిష్కార ప్రక్రియ పై సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాకు సంబంధించి అభ్యంతరాలు, క్లెయిమ్ ల పరిష్కార ప్రక్రియ తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సి ఈ ఓ) వివేక్ యాదవ్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా నుంచి హాజరైన జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా సమీక్షించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు క్లెయిమ్ లు మరియు అభ్యంతరాల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించి సవరించిన షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ల కు సౌలభ్యం కల్పించేందుకు పోలింగ్ కేంద్రాలలో ఆగస్టు 22, 23, 29 మరియు 30 తేదీలలో ప్రత్యేక ప్రచార దినాలు నిర్వహించాలని తెలిపారు. ఓటర్ల జాబితా పరిశీలన, దరఖాస్తు ఫారం లు మరియు తగిన సూచనల విషయంలో ప్రజలకు సహాయ పడేందుకు ప్రచార దినాలలో బూత్ స్థాయి అధికారులు మరియు రాజకీయ పార్టీల ఏజెంట్లు పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటారన్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియ మరియు దరఖాస్తుల పరిష్కారం అన్ని సమగ్రంగా, పారదర్శకంగా మరియు చట్టబద్ధమైన మార్గదర్శకాలు అనుగుణంగా జరగాలని తెలిపారు. యువ ఓటర్లను (18-19) వయసు గల వారు నమోదు చేసుకునేందుకు విస్తృత ప్రచారం కల్పించాలని, పాఠశాలలో మరియు విద్యాసంస్థలలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.

కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి దశను పర్యవేక్షిస్తూ, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ సంబంధించిన వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందనీ తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఈ ఆర్ ఓ, ఏ ఈ ఆర్ ఓ లు మాట్లాడుతూ.. డ్రాఫ్ట్ పబ్లికేషన్స్ సంబంధించిన వివరాలను ప్రతి పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. బి ఎల్ ఓ లు ఓటర్లకు నోటీసులు అందజేసి ఆధార ధ్రువపత్రాల తో పాటు వారి సంతకము మరియు ఫోటోలు తీసుకోవాలని తెలిపారు. నోటీసులు ఇచ్చిన తర్వాత హీరింగ్ కి ఓటర్లు తప్పక హాజరు అయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో ఫారం 6,7,8 కు సంబంధించి చాలా పెండింగ్ లో ఉన్నాయని వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన స్వాతంత్ర్య సమరయోధుల ఫోటో ఎగ్జిబిషన్.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల ఆర్కే





ఫంక్షన్ హాల్‌లో ప్రముఖ చరిత్రకారుడు నసీర్ అహ్మద్ రూపొందించిన "స్వాతంత్ర్య సమరయోధుల ఫోటో ఎగ్జిబిషన్" రెండు రోజుల పాటు విజయవంతంగా నిర్వహించగా, రెండవ రోజు సాయంత్రం ముగింపు కార్యక్రమం నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ, ఆల్ మైనారిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎస్.ఎం.డి. అబులైస్ అధ్యక్షతన జరిగింది.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గా సీనియర్ న్యాయవాది వి. రామచంద్రరావు,కార్యక్రమ స్పాన్సర్ ఎంబీటీ బాబు (సూఫీ సాహెబ్), విశిష్ట అతిథిగా ప్రముఖ చరిత్రకారుడు నసీర్ అహ్మద్ హాజరయ్యారు. నంద్యాల ముస్లిం జేఏసీ కన్వీనర్ మౌలానా అబ్దుల్లా రషాది, జేఏసీ యూత్ లీడర్ జకిఉల్లా, అన్సర్ బాషా (వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా), సీపీఐ రాష్ట్ర నాయకులు బాబా ఫక్రుద్దీన్, రసూల్, బషీర్ అహ్మద్ (శ్రమదానం బ్రిడ్జి యువత), ఆల్ మేవా జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాణ్యం మండలానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎమ్మెల్సీ మీర్జా షంషీర్ బేగ్ కుటుంబ సభ్యులను నిర్వాహకులు ప్రత్యేకంగా సత్కరించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, కుటుంబ సభ్యులకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి ఘనంగా గౌరవించారు.

ఫోటో ఎగ్జిబిషన్‌లో చురుకుగా పాల్గొని ప్రతిభ కనబరిచిన వివిధ పాఠశాలలు, కళాశాలలు, మదరసాలకు చెందిన ఐదుగురు విద్యార్థినీ విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. నంద్యాల ముస్లిం జేఏసీ, ఆల్ మేవా ఏపీ తరఫున చరిత్రకారుడు నసీర్ అహ్మద్, స్పాన్సర్ ఎంబీటీ బాబు, ముఖ్య అతిథి వి. రామచంద్రరావులను పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమ విజయవంతానికి కృషి చేసిన మహమ్మద్ గౌస్, రసూల్, బషీర్ అహ్మద్‌లను, సిపిఐ రాష్ట్ర నాయకులు బాబా ఫక్రుద్దీన్ ని జ్ఞాపికలతో అభినందించారు. ఈ సందర్భంగా వి. రామచంద్రరావు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య సమరం ఏ ఒక్క వర్గానికో పరిమితమైన పోరాటం కాదని, మతం, కులం, లింగభేదాలకు అతీతంగా దేశ ప్రజలందరూ సమష్టిగా పోరాడి సాధించుకున్న మహోన్నత విజయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఒక వర్గం వారే పాల్గొన్నారనే భావన చారిత్రక వాస్తవాలకు విరుద్ధమని అన్నారు. ఇటువంటి చారిత్రక ఫోటో ఎగ్జిబిషన్లు వాస్తవ చరిత్రను, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయడంలో ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. చరిత్రను భావితరాలకు అందించేందుకు నసీర్ అహ్మద్ చేస్తున్న కృషిని ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఆర్థిక సహకారం అందించిన ఎం బి టి బాబు ని మరియు కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు.

# దళితులకు అసైన్మెంట్ కమిటీ కింద ఇచ్చిన భూములకు

## రక్షణ కల్పించాలి, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు,







ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 13 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం గోనెగండ్ల మండలంలో వివిధ గ్రామములో దళితులకు అసైన్మెంట్ భూములకు రక్షణ కరువైంది ప్రభుత్వం జీవనోపాధికై అసైన్మెంట్ కమిటీ కింద ఇచ్చిన భూములు డి పట్టా డీకేటి పట్టాలు కు రక్షణ కల్పించాలని ఎమ్మార్వో లకు తెలియజేస్తున్నాం నందవరం మండలం పరిధిలో అగ్రకులాలు ఎస్సీ కులాలకు చెందిన భూములకు సంబంధించి ప్రభుత్వ భూములు లాక్కోవడానికి ప్రయత్నిస్తే వారి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ సెక్షన్ 3(1) (ఫ్) ప్రకారం కేసు నమోదు చేయాలి 1977 అసైన్మెంట్ యాక్ట్ ప్రకారం డి పట్టాలు ఇచ్చిన భూములకు ప్రభుత్వ అధికారులు రక్షణ కల్పించాలి ఈ భూములను కబ్జా చేయాలని చూస్తున్న వారిపై పిడియక్టు కేసులు నమోదు చేయాలి తెలియజేస్తున్నాము నందవరం మండలంలో దళితుల భూములు లాక్కోవాలని చూసిన గొడవలు చేసిన దాడులు చేసిన సహించేది లేదంటూ తెలియజేస్తున్నాం తక్షణమే ఎమ్మార్వో వారు స్పందించి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేపడతాం వారు తెలిపారు ఈ కార్యక్రమంలో

ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పరిగల ప్రకాష్ రాజ్ మాదిగ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఏపీ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం అధ్యక్షులు నాగేష్ మాదిగ ఎమ్మిగనూరు తాలూకా ప్రధాన కార్యదర్శి విజయ్ మాదిగ ఎమ్మిగనూరు తాలూకా ఉప అధ్యక్షులు సురేష్ మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం అధ్యక్షులు నేపాల్ పెద్దకడబూరు మండలం అధ్యక్షులు హెచ్ ఆశీర్వాదం ఏపీ ఎమ్మార్పీఎస్ కదిరికోట రంగన్న టౌన్ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఇర్మియ ఆరెకంటి రాజు పాల్గొన్నారు

# మత్తుకు అలవాటు పడితే జీవితం నాశనం




బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 13: మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయని బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ అన్నారు. మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో ఈగల్ టీం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన నిర్వహించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడటంవల్ల, ఆరోగ్య సమస్యలతో పాటు,ఆర్థిక ఇబ్బందులు తలెత్తి కుటుంబాలలో ఘర్షణలు చోటు చేసుకుంటాయని, తద్వారా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు నెలకొంటాయని చెప్పారు. గ్రామాలలో గంజాయి అమ్మితే చట్ట పరంగా కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి శాంతియుతంగా జీవించాలని ఎస్ఐ సూచించారు.

# హెచ్ఐవీపై విద్యార్థులకు అవగాహన..



గడివేముల పల్లెకు దినపత్రిక గడివేముల మండలం, కరీమద్దెల గ్రామం: ఏపీ సాక్స్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దిశా ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఐవీ/ఎయిడ్స్ మరియు లైంగిక వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, యువత హెచ్ఐవీపై అవగాహన కలిగి ఉండటం ద్వారా సంక్రమణను నివారించవచ్చని తెలిపారు. హెచ్ఐవీ అసురక్షిత లైంగిక సంబంధాలు, తల్లి నుంచి బిడ్డకు, కలుషితమైన సూదులు/సిరంజీలు మరియు పరీక్షించని రక్తం ద్వారా సంక్రమించే అవకాశం ఉందని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెచ్ఐవీ పరీక్షలు ఉచితంగా, గోప్యంగా అందుబాటులో ఉన్నాయని, పాజిటివ్‌గా నిర్ధారణ అయిన వారికి లింకు ఎఆర్టి కేంద్రాల ద్వారా ఉచితంగా చికిత్స అందుతుందని తెలిపారు.

హెచ్ఐవీతో జీవిస్తున్న వారిపై వివక్ష చూపకూడదని, సందేహాల నివృత్తికి 1097 హెల్ప్‌లైన్ను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్, ఎం మధుసూదన్ రెడ్డి, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, సి ఎల్ డబ్ల్యూ మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలు వేసుకోవాలి

మహానంది, పల్లె వెలుగు ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయంగా కంది, మినుము వంటి ఆరుతడి పంటలను వేసకోవాలని నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ రవి




ప్రకాష్ రెడ్డి, డాక్టర్ పులి బాయ్ తెలిపారు. గురువారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో ఎల్నినో పరిస్థితులు, పంటల జాగ్రత్తలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ఈ ఖరీఫ్ సీజన్లో వరి పంట వేయవద్దన్నారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలన్నారు.ఆగస్టు, సెప్టెంబర్ నెలలో ఎల్నినో ప్రభావం ఎక్కువగా ఉంటుందని, కాబట్టి రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మహానంది లైవ్ స్టాక్ రీసర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త డాక్టర్. ధర్మారావు మాట్లాడుతూ.. ఎల్నినో పరిస్థితులలో పశుసంపదను కాపాడుకోవడం గురించి రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ..వరి పంట వేసిన రైతులు ఆగస్టు 15వ తేదీలోగా దగ్గర్లోని కామన్ సర్వీస్ సెంటర్, బ్యాంకులలో వెంటనే పంట బీమా చేయించుకో వాలన్నారు. వాతావరణ పరిస్థితుల్లో వరి పంటలో దిగుబడులు తగ్గే అవకాశం ఉందని, పంట బీమా ఒక్కటే రైతులను ఆర్థికంగా ఆదుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాజులపల్లె పశు వైద్యాధికారి శివానంద్ , గ్రామ రెవెన్యూ అధికారి నరసింహులు, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ అధికారి భారతి, రైతులు పాల్గొన్నారు.

# అవివాహిత మహిళ అదృశ్యం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 13 : బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సంత జూటూరు గ్రామానికి చెందిన నల్ల బోతుల సుంకులు(20) అనే అవివాహిత మహిళ బుధవారం రాత్రి. గ్రామంలో నీ జగనన్న కాలనీలో నివసిస్తున్న సుంకులు తనకు పెళ్లి ఇష్టం లేదని ఇంట్లో నుంచి వెళ్లిపోయిందని తల్లి చౌడమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో గురువారం సాయంత్రం కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై జగన్మోహన్ పేర్కొన్నారు.

# ఆగస్టు 15న మాంసం దుకాణాలు బంద్.

## మున్సిపల్ కమిషనర్ బి శేషన్న.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న నంద్యాల పట్టణంలోని అన్ని మటన్, చికెన్ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న ఆదేశించారు. జాతీయ పండుగను పురస్కరించుకుని మాంసం విక్రయాలు నిర్వహించకుండా వ్యాపారులు మున్సిపాలిటీ నిబంధనలను పాటించాలని సూచించారు. ఆగస్టు 15న మటన్, చికెన్ దుకాణాలు తెరిచి మాంసం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే దుకాణ యజమానులపై మున్సిపల్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడంతో పాటు భారీగా అపరాధ రుసుం విధిస్తామని స్పష్టం చేశారు. పట్టణంలోని మాంసం దుకాణాల యజమానులు ఈ విషయాన్ని గమనించి ఆగస్టు 15న పూర్తిగా దుకాణాలను మూసివేసి మున్సిపాలిటీకి సహకరించాలని కమిషనర్ బి. శేషన్న కోరారు. నిబంధనల అమలును మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షిస్తారని తెలిపారు.

# ప్రజా దర్బార్ లో అర్జీలు స్వీకరించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.. అధికారులకు తక్షణ ఆదేశాలు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ నిర్వహించిన 'ప్రజా దర్బార్'కు విశేష స్పందన లభించింది.






నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మంత్రి ఫరూక్ నేరుగా వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు . ప్రజా దర్బార్‌కు వచ్చిన ప్రజల వినతులను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, వాటిని నిర్ణీత కాలంలో పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎటువంటి జాప్యం లేకుండా ప్రభుత్వ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల నుంచి వచ్చే అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మంత్రి ఫరూక్ హెచ్చరించారు.

# అంగన్వాడిచిన్నారులకుఆటపాటలతో కూడిన విద్య నేర్పాలి

## ఆంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్న ట్రైనర్



దొర్నిపాడు ఆగస్టు 13 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లోని చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్య నేర్పాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రభాకరమ్మ సూచించారు. జ్ఞానజ్యోతి-3 కార్యక్రమంలో భాగంగా గురువారం అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బొమ్మల తయారీ విధానం, ప్రీ స్కూల్ యాక్టివిటీస్, మానసిక, శారీరక అభివృద్ధి అంశాలపై ట్రైనర్స్ బాబు, సుదర్శన్ రెడ్డిలు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. పాటలతో భాష, ఆటలతో జ్ఞానం, చిత్రాలతో కొత్తలోకాన్ని చూపించడంవంటివిచిన్నారులకునేర్పించడంజరుగుతుందన్నారు.కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు వెంకటసుబ్బమ్మ, ఉదయలక్ష్మి, మారమ్మ, ఆరుణ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ చెల్లింపులపై విద్యుత్ వినియోగదారులకు అవగాహన



దొర్నిపాడు, ఆగస్టు 13 (పల్లె వెలుగు న్యూస్): విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ బిల్లులను తప్పనిసరిగా డిజిటల్ పేమెంట్ విధానంలో చెల్లించేలా అవగాహన కల్పించాలని ఏఈ రామ్మోహన్ సూచించారు. గురువారం దొర్నిపాడులో విద్యుత్ సిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. వినియోగదారులకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే పీఎం సూర్యఘర్ పథకం ప్రయోజనాలను వినియోగదారులకు స్పష్టంగా వివరించి, పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, లైన్ ఇన్‌స్పెక్టర్లు కుక్కలయ్య, సూర్యుడు తదితరులు పాల్గొన్నారు.

# చదువు కోసం

## బుడత విద్యార్థి గణేష్ పాట్లు

*-కొద్ది దూరం నడిస్తే ఆయాసం.. కాళ్ల నొప్పులు, పిక్కలు విపరీతంగా లాగేస్తాయి. దీనికి తోడు నీరసం.. శారీరకంగా శరీరం ఇన్ని ఇబ్బందులు పెడుతున్నప్పటికీ చదువుకోవాలన్న ఆసక్తితో చదువు కోసం పడరాని పాట్లు పడుతున్నాడు ఈ బుడత కళాశాల విద్యార్థి.*





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 13 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామానికి చెందిన వల్లెపు నారాయణ వ్యవసాయ కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి నలుగురు సంతానం కాగా, మూడవ వాడు వల్లపు గణేష్ . గణేష్ కు పుట్టుక నాటినుండి శరీరం ఎదుగుదలకు ఆటంకం ఏర్పడింది. పోషక ఆహారం లోపం కారణంగా ఎముకల ఎదుగుదలలో దృఢత్వం లేకుండా పోయింది. చిన్నప్పటినుండి గ్రామంలోని అదే పాఠశాలలో చదివాడు . శరీరం సహకరించకపోవడంతో ఎన్నోమార్లు కిందపడి కాళ్లు విరగొట్టుకున్నాడు. ఈ కారణంగా ఎడమకాలు చిన్నగాను కుడికాలు పొడవుగాను అయిపోయింది. ఎలాగోలా తిప్పలు పడుతూ గ్రామంలోనే పదవ తరగతి ఉత్తిర్నత సాధించాడు. గ్రామం నుండి మొదలైన విద్యాభ్యాసం కళాశాల వరకు చేరింది. ఈ ఏడాది బండి ఆత్మకూరు లోని ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివేందుకు జాయిన్ అయ్యాడు. కళాశాలకు వచ్చేందుకు గణేష్ కు ఇక్కడినుండే కష్టాలు మొదలయ్యాయి. లింగాపురం గ్రామం నుండి బండి ఆత్మకూరుకు చేరేందుకు ఆర్టీసీ బస్సులో గణేష్ ప్రయాణం చేయాల్సి ఉంటుంది. లింగాపురం గ్రామం తో పాటు జిసి పాలెం గ్రామానికి చెందిన కొందరు యువకులు కళాశాలలోనే చదువుతున్నారు. బండి ఆత్మకూరు బస్టాండ్ నుండి కళాశాల వరకు ఒకటి పాయింట్ రెండు కిలోమీటర్ల దూరం ఉంది. బస్టాండ్ నుండి తోటి విద్యార్థులు గణేష్ ను ఎత్తుకొని వచ్చి కళాశాలలో దిగబెడతారు. శివరాజు అనే విద్యార్థి గణేష్ పై ఎక్కువ మక్కువ చూపుతాడు. కళాశాలకు గణేష్ ను తీసుకొని వచ్చేందుకు ఎక్కువ శ్రద్ధ చూపిస్తాడు. కళాశాల ప్రారంభమైన నాటినుండి ఇదే తంతు కొనసాగుతూ ఉంది.

### ●కలెక్టర్ పైనే ఆశలు

తన చదువు ను కొనసాగించేందుకు గణేష్ జిల్లా కలెక్టర్ పైనే ఆశలు పెంచుకుంటున్నాడు. తాను కళాశాల వచ్చేందుకు ఓ త్రిచక్ర వాహనం కావాలని ఎన్నోమార్లు తండ్రి అధికారులకు విజ్ఞప్తి చేసుకున్నప్పటికీ ఆ ప్రయత్నం మాత్రం ఫలించలేదు. వారం రోజుల క్రితం పార్నపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన నేపథ్యంలో, గణేష్ తో పాటు తండ్రి నారాయణ కూడా జిల్లా కలెక్టర్ కు తమ సమస్య గురించి చెప్పుకున్నారు. ఈ విషయంలో తప్పకుండా సహాయం చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారని తండ్రి వల్లెపు నారాయణ పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో నైనా గణేష్ కు త్రిచక్ర వాహనం అందుతుందో! లేదో! మరి వేచి చూద్దాం.

# పేదలకు ప్రత్యామ్నాయం చూపకుండా గుడిసెల తొలగింపు సరికాదు,

## -పేదల గుడిసెల తొలగింపును అడ్డుకున్న సిపిఐ నాయకులు,,,




ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 13 ఎమ్మిగనూరు పట్టణంలోని ఎంఎస్ నగర్‌లో ఆంజనేయ స్వామి గుడి వెనుక గత 40 ఏళ్లుగా పేదలు గుడిసెల్లో నివాసం ఉంటున్న ఐదు కుటుంబాల గుడిసెలను ఎలాంటి ప్రత్యామ్నాయ వసతి కల్పించకుండా తొలగించేందుకు మున్సిపల్ అధికారులు అధికారులు ప్రయత్నించడం అన్యాయమని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న తెలిపారు. గురువారం మున్సిపల్ అధికారులు బలవంతంగా పేదల గుడిసెల తొలగింపు ప్రయత్నం చేయగా సిపిఐ నాయకులు అడ్డుకుని ప్రత్యామ్నాయం చూసిన తర్వాత తొలగించాలనీ బాధితులతో అక్కడే బైఠాయించి నిరసన తెలిపి



ఫోన్ ద్వారా మున్సిపల్ అధికారికి తెలపడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న మాట్లాడుతూ ఎమ్మెస్ నగర్ లో ఐదు కుటుంబాలకు సంబంధించిన పేదలు ఆ ప్రాంతంలో నివాసం ఉంటూ, తమ కష్టార్జితంతో కుటుంబాలను పోషించుకుంటున్న పేదలకు మున్సిపల్ అధికారులు గుడిసెలు తొలగించాలని చెప్పడం వల్ల వారు నిరాశ్రయులుగా మారే పరిస్థితి ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు. అభివృద్ధి పేరుతో పేదల నివాసాలను తొలగించడం కాకుండా, ముందుగా వారికి ప్రత్యామ్నాయ నివాస స్థలాలు లేదా పక్కా ఇళ్లు కల్పించిన అనంతరం మాత్రమే తదుపరి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

పేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన పాలకులు, ఇప్పుడు పేదల గుడిసెలను తొలగించే చర్యలకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పేదల కన్నీళ్లపై అభివృద్ధి జరగకూడదని, వారి జీవన భద్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎంఎస్ నగర్‌లో 40 ఏళ్లుగా నివసిస్తున్న ఐదు కుటుంబాల సమస్యను అధికారులు తక్షణమే పరిశీలించి, వారికి ప్రత్యామ్నాయ స్థలం లేదా పక్కా ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. అప్పటివరకు గుడిసెల తొలగింపు చర్యలను పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మల్లికార్జున గౌడ్, నరసింహులు,నాగరాజు, రామకృష్ణ,మహాదేవ,మరియు బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ

- **కల్లూరు 37వ వార్డులో ఘనంగా '2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి -- సంక్షేమం' ఇంటింటి ప్రచారం**
- **ప్రభుత్వ విజయాల కరపత్రాల పంపిణీ**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి కమ్మరి పార్వతమ్మ అన్నారు.

'2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి -- సంక్షేమం' కార్యక్రమంలో భాగంగా గురువారం కల్లూరు



మండలం 37వ వార్డు పరిధిలోని నేతాజీ హౌసింగ్ కాలనీ లైన్‌లో ఆమె విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలోని విజయాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను స్థానిక ప్రజలకు అందజేశారు.

ఈ సందర్భంగా పార్వతమ్మ మాట్లాడుతూ...

"ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలన్నదే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటాం. ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోంది."

కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు: ఈ కార్యక్రమంలో 37వ వార్డు ఇన్‌చార్జి సుతారు రాఘవేంద్ర, క్లస్టర్ కో-కన్వీనర్ కాసాని మహేష్ గౌడ్, యూనిట్ ఇన్‌చార్జి ఖాదర్ వలి, బూత్ ఇన్‌చార్జులు బాలకృష్ణ, సుబ్బరాయుడు, అనిల్ లతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ నగర్ సోమన్న, ఎం. కృష్ణ, చిన్న మస్తాన్, అలీ, బసన్న తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కక్షసాధింపు చర్యలకు బెదిరేదే లేదు... ముళ్ల బాటలైనా ప్రజాక్షేత్రంలోనే పోరాటం!



**☛కూటమి వైఖరిపై విరుచుకుపడ్డ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్**
**☛కర్నూలు సబ్‌జైలులో ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షికి ధైర్యం చెప్పిన వైఎస్సార్‌సీపీ అధినేత**
**☛బీసీ, మైనార్టీ ప్రజాప్రతినిధులే లక్ష్యంగా యంత్రాంగం దుర్వినియోగం: వైఎస్ జగన్ తీవ్ర ధ్వజం ☛అడుగడుగునా పోలీసుల అడ్డంకులు... నిరసిస్తూ కదలివచ్చిన 'జన సముద్రం'**
**☛38 కిలోమీటర్ల ప్రయాణానికి 4:30 గంటలు... పంచలింగాల వద్ద కిక్కిరిసిన జనం**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

"అధికార మదంతో అక్రమ కేసులు బనాయించి రాజకీయ ప్రత్యర్థులను వేధించవచ్చనుకుంటే అది కూటమి ప్రభుత్వ అజ్ఞానమే! ఎన్ని కుట్రలు పన్నినా, ఎదురుగా ఎన్ని ముళ్ల బాటలు పరిచినా బెదిరే ప్రసక్తే లేదు. కార్యకర్తలకు, నాయకులకు వైఎస్సార్‌సీపీ కొండంత అండగా నిలుస్తుంది... ప్రజాక్షేత్రంలోనే ఈ అరాచక పాలనపై తేల్చుకుంటాం" అని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హెచ్చరించారు. అక్రమ కేసుల నెపంతో కర్నూలు జిల్లా పంచలింగాల సబ్‌జైలులో బంధించిన ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని గురువారం సాయంత్రం ఆయన ములాఖత్‌లో పరామర్శించారు. మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిలతో కలిసి జైలులో విరూపాక్షితో దాదాపు 25 నిమిషాల పాటు భేటీ అయ్యారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని, ప్రభుత్వం మోపిన దొంగ కేసుల వివరాలను అడిగి తెలుసుకుని, "ధైర్యంగా ఉండు... పార్టీ నీకు అన్ని వేళలా తోడుగా ఉంటుంది" అని భరోసానిచ్చారు.

**పోలీసు ఆంక్షల పద్మవ్యూహాన్ని ఛేదించిన 'జన సునామీ'**

వైఎస్ జగన్ పర్యటనను అడ్డుకునేందుకు పోలీసులు అడుగడుగునా రకరకాల ఆంక్షలు, ప్రతిబంధకాలు సృష్టించినా, అభిమానులు మరియు వైఎస్సార్‌సీపీ శ్రేణులు కట్టుదిట్టమైన ఆంక్షలను సైతం లెక్కచేయలేదు. రహదారులన్నింటినీ జనసందోహం ముంచెత్తింది. కర్నూలు – హైదరాబాద్ జాతీయ రహదారిపై పంచలింగాల వరకు కన్నులపండువగా మారిన జనసంద్రం వల్ల కేవలం 38 కిలోమీటర్ల దూరం ప్రయాణించడానికి ఏకంగా 4 గంటల 30 నిమిషాల సమయం పట్టిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. మధ్యాహ్నం 3:50 గంటలకు జగన్ కాన్వాయ్ జైలు వద్దకు చేరుకుంది. కాగా, ప్రధాన ప్రతిపక్ష నేత పర్యటనకు కనీస భద్రత కల్పించడంలోనూ పోలీసులు పూర్తిగా విఫలమయ్యారని పార్టీ వర్గాలు మండిపడ్డాయి.

**పగ సాధింపు రాజకీయాలు... బీసీ, మైనార్టీలే లక్ష్యం!**

పరామర్శ అనంతరం జైలు ప్రాంగణం వెలుపల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్ జగన్ నిప్పులు చెరిగారు. "ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం వంటి అభూతకల్పనలతో కూడిన కేసులు బనాయించడమే ప్రభుత్వ దుర్మార్గానికి, పక్షపాత వైఖరికి నిదర్శనం. విరూపాక్షి సొంత తమ్ముడి చేయి విరగ్గొట్టిన అసలైన నిందితులపై ఈ రోజుకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏ రకమైన న్యాయం?" అని ప్రశ్నించారు. బీసీలు, మైనార్టీ వర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులను రాజకీయంగా దెబ్బతీయడానికే ఈ కక్షపూరిత వేధింపులని నిలదీశారు.

**సబ్‌జైలు వద్ద గర్జించిన నాయకత్వం**

ఈ మీడియా సమావేశంలో వైఎస్సార్‌సీపీ నంద్యాల, కర్నూలు జిల్లాల అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి, ఎస్వీ మోహన్ రెడ్డి, ముఖ్య నేతలు శిల్ప చక్రపాణి రెడ్డి, రవి రెడ్డి, పత్తికొండ శ్రీదేవి, ఎస్వీ విజయ మనోహరి, బుట్టా రేణుక, గంగుల నాని, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, కాటసాని రామిరెడ్డి, దారా సుధీర్, ఆదోని సాయి ప్రసాద్ రెడ్డి, మంత్రాలయం బాల నాగి రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటసాని శివ నరసింహారెడ్డి, రాజీవ్ రెడ్డిలతో పాటు ఎమ్మెల్యే విరూపాక్షి సతిమణి, కుమారుడు పాల్గొన్నారు. ప్రభుత్వం చేస్తున్న న్యాయ విరుద్ధమైన వేధింపులపై చట్టపరంగానూ, రాజకీయంగానూ వీరోచిత పోరాటం చేస్తామని నేతలంతా ఏకగ్రీవంగా స్పష్టం చేశారు.










# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ అవయవ దాన దినోత్సవం.

**అవయవ దానం పై ప్రజల్లో అవగాహన పెంచాలి: లయన్స్ క్లబ్ గవర్నర్ విరూపాక్ష రెడ్డి.**
**గురు రాజా స్కూల్ లో విద్యార్థులకు నిర్వహించిన అవయవ దాన దినోత్సవ వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతి ప్రదానం.**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఆగస్టు 13 ప్రపంచ అవయవ దాన దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్జీవో కాలనీలో ఉన్న శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.
లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 316 జై గవర్నర్ విరూపాక్ష రెడ్డి, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ,శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి పాల్గొని విద్యార్థులకు అవయవ దాన ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా అవయవ దానం పై ప్రజా అవగాహన కరపత్రాన్ని విడుదల చేశారు.
విరూపాక్ష రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా దేశంలో అవయవ దానం లభించక ఐదు లక్షల మంది మరణిస్తున్నారని, లక్షన్నర మంది మూత్రపిండ అవయవం అవసరం ఉన్నవారు, ప్రతి ఏటా పది లక్షల మంది నేత్రాలలో కార్నియా మార్పు ద్వారా కంటి చూపు కోసం ఎదురు చూస్తున్న వారు ఉన్నారని తెలిపారు. బ్రెయిన్ డెత్ అయిన వారి బంధువులకు అవయవదానంపై అవగాహన కలిగితే వీరందరికీ పునర్జన్మను అందించే అవకాశం దొరుకుతుందని, అవయవదానంపై ప్రజలలో అవగాహన పెంచడం కోసం మేధావులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
డాక్టర్ రవి కృష్ణ ప్రసంగిస్తూ మనిషి సాధారణంగా మరణించిన ఆరు గంటల లోపు రెండు నేత్రాలను దానం చేయవచ్చని, బ్రతికి ఉన్న సమయంలో తమకున్న రెండు మూత్రపిండాలలో ఒక దానిని, అదేవిధంగా కొంత భాగం కాలేయాన్ని దానం చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. వివిధ కారణాల రీత్యా బ్రెయిన్ డెత్ అన్న స్థితికి చేరుకున్న మనుషుల నుండి బంధువుల అనుమతితో గుండె,రెండు మూత్రపిండాలు రెండు ఊపిరితిత్తులు, కాలేయం,రెండు నేత్రాలు అవసరం ఉన్న 8 మందికి అమర్చి వారికి పునర్జన్మను ప్రసాదించే అవకాశం ఉంటుందన్నారు.
ఈ సందర్భంగా గురు రాజా పాఠశాల హై స్కూల్ విద్యార్థులకు అవయవదాన దినోత్సవం ప్రాధాన్యతపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ సంయుక్త కార్యదర్శి అమిదేల జనార్ధన్ సౌజన్యంతో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి తోపాటు లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్ సెక్రటరీ మహబూబ్ బాషా,జోనల్ చైర్మన్ సోమేసుల నాగరాజు, కార్యదర్శి మేడా చంద్రశేఖర్,సభ్యులు మామిళ్ళ నాగరాజు, రత్నకుమార్, జగన్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవం.

**☛లయన్స్ క్లబ్ పురస్కారాలు అందుకున్న షణ్ముఖ శ్రీనివాస్, రిత్విక్, పోలూరు జనార్ధన్.**
**☛సమాజాభివృద్ధిలో యువత పాత్ర కీలకం: లయన్స్ క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. అంతర్జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని ఆగస్టు 12వ తేదీ న ప్రకటించిన లయన్స్ క్లబ్ యువజన పురస్కారాలను గురువారం సాయంత్రం స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో అందజేసి సత్కరించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 316 జె వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమన్నారు. యువత సృజనాత్మక ఆలోచనలతో సమాజాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.
ఈ సందర్భంగా నేషనల్ కంప్యూటర్స్ ద్వారా వందలాదిమందికి కంప్యూటర్ శిక్షణ ఇస్తూ, ఉద్యోగ అవకాశాలు కల్పించిన షణ్ముఖ శ్రీనివాస్, ఇంటీరియర్ డిజైనర్ గా విశేష ప్రతిభ చూపిస్తున్న రిత్విక్, సన్ షైన్ సొసైటీ ద్వారా మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన పోలూరు జనార్ధన్ లకు లయన్స్ క్లబ్ అంతర్జాతీయ యువజన దినోత్సవ పురస్కారాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్, కార్యదర్శి మేడా చంద్రశేఖర్ కోశాధికారి సురేష్, జోన్ చైర్మన్ సోమేశుల నాగరాజు, ఉపాధ్యక్షులు పోసిన సుబ్బారావు, సీనియర్ సభ్యులు ఎంపీవి రమణయ్య, చంద్రమోహన్, లాలి స్వామి, మామిళ్ల నాగరాజు,తోట శ్రీనివాస్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# హోమ్ గార్డుల ఆదర్శం...పదవీ విరమణ పొందిన హోమ్ గార్డుకు రూ.3,98,310 ఆర్థిక సాయం

**☛జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ చేతుల మీదుగా అందచేత**
**☛హోమ్ గార్డుల ఐకమత్యాన్ని అభినందించిన జిల్లా ఎస్.పి**



కడప పల్లె వెలుగు ఆగస్టు 13 మానవత్వం, ఐకమత్యం కేవలం మాటల్లోనే కాదని జిల్లాలోని హోమ్ గార్డులు నిరూపించారు. తమతో కలిసి విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన హోమ్ గార్డుకు అండగా నిలబడి అభినందనలు అందుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. లో మైదుకూరు డి.ఎస్.పి కార్యాలయంలో హోమ్ గార్డుగా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల పి.నరసింహులు ( హెచ్.జి 177) పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పి.నరసింహులు కు తమ వంతు సాయం అందించేందుకు జిల్లాలోని హోమ్ గార్డులందరూ ముందుకు వచ్చారు. స్వచ్ఛందంగా ఒకరోజు వేతనాన్ని వితరణగా ఇచ్చి పోగు చేసి రూ.3,98,310 సేకరించారు. ఈ ఆర్థిక సాయాన్ని గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్.పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారి చేతుల మీదుగా రూ.3,98,310 చెక్కును ఎస్. నూర్ అహమ్మద్ కు అందచేశారు. ఈ సందర్భంగా హోమ్ గార్డుల ఐకమత్యాన్ని, వారి గొప్ప మనసును జిల్లా ఎస్.పి గారు ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ పొందిన హోమ్ గార్డు ఎస్. నూర్ అహమ్మద్ కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్.ఐ ఎ.శివరాముడు పాల్గొన్నారు.

# వ్యక్తి ప్రాణాలు కాపాడిన విజిబుల్ పోలీసింగ్



కడప పల్లె వెలుగు బ్యూరో చీఫ్ ఆగస్టు 13 విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులకు స్థానికుల సమాచారంతో తాలూకా ఎస్.ఐ మహమ్మద్ రఫీ మెరుపు వేగంతో స్పందించి క్షణాల్లో విగత జీవిగా మారకుండా సురక్షితంగా కాపాడి ప్రజల మన్ననలు అందుకున్నారు. వివరాల్లోకెళితే ... గురువారం సాయంత్రం తాలూకా పరిధిలోని ఫాతిమా మెడికల్ కాలేజీ వద్ద విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా విధుల్లో ఉన్న ఎస్.ఐ మహమ్మద్ రఫీ వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి రైలు పట్టాలపై పడుకుని ఆత్మహత్యా యత్నం చేసుకుంటున్నట్లు ఎస్.ఐ రఫీ కి స్థానికులు సమాచారమిచ్చారు. తక్షణమే రంగంలోకి దిగిన ఎస్.ఐ మహమ్మద్ రఫీ, సిబ్బంది ఫాతిమా కళాశాల సమీపంలోని అండర్ బ్రిడ్జి వద్ద రైల్వే ట్రాక్ పై ఉన్న రామరాజుపల్లి కి చెందిన వ్యక్తి వద్దకు సకాలంలో చేరుకొని ట్రాక్ పై నుండి తప్పించారు. తప్పించిన కొద్ది క్షణాలకే రైలు వెళ్లడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సమయస్ఫూర్తితో, వేగంగా స్పందించి వ్యక్తిని కాపాడి వారి భార్య, బంధువులకు అప్పగించి ఎస్.ఐ మహమ్మద్ రఫీ కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రతి సమస్యకు పరిష్కారముంటుందని, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయం ఇంట్లో తన మీద ఆధారపడి జీవిస్తున్న వారి జీవితాలు దుర్భరంగా మారతాయని తెలుసుకోవాలని ఎస్.ఐ మహమ్మద్ రఫీ సూచించారు. వ్యక్తి ప్రాణాన్ని కాపాడిన తాలూకా ఎస్.ఐ మహమ్మద్ రఫీ, సిబ్బందిని జిల్లా ఎస్.పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ ప్రత్యేకంగా అభినందించారు

# సమైక్య భారత్ -- సాంస్కృతిక బంధం

ఒక దేశం కేవలం చట్టాలు, పాలనా వ్యవస్థల ద్వారా మాత్రమే గాక, అక్కడ నివసించే ప్రజల ఉమ్మడి ఆచారాలు, నైతిక విలువలు మరియు సామరస్యపూర్వక జీవన విధానం ద్వారా బలంగా నిలబడుతుంది. వైవిధ్యభరితమైన భాషలు, విశ్వాసాలు, ప్రాంతీయ గుర్తింపులతో శోభిల్లే భారతదేశం, ఈ ప్రయాణంలో భారతీయ ముస్లిం సమాజం వహించిన పాత్ర, చూపిన భాగస్వామ్యం ఎంతో విశిష్టమైనవి. సమాజంలో సోదరభావాన్ని పెంచడంలో ఎంతో సహాయం చేసాయి. ఇది కేవలం ఒక చారిత్రక పరిణామం మాత్రమే కాదు, రెండు విశిష్ట నాగరికతల మధ్య ఏర్పడిన సుందరమైన సాంస్కృతిక సంగమం. భారతీయ ఇస్లాం ఏకాంతంగా విడిపోకుండా, ఇక్కడి స్థానిక సంప్రదాయాలతో సృజనాత్మకంగా మేళవించి, దేశానికి నేటికీ




గర్వకారణంగా ఉన్న గంగా-జమునా తెహజీబ్ ప్రాణం పోసింది. ఈ ఐక్యతా స్ఫూర్తిని చాటిచెప్పిన అత్యంత ప్రభావవంతమైన శక్తులలో సూఫీ సంప్రదాయం ఒకటి. అజ్మీర్‌కు చెందిన ఖ్వాజా మొయినుద్దీన్ చిష్తీ, ఢిల్లీకి చెందిన నిజాముద్దీన్ ఔలియా, పంజాబ్‌కు చెందిన బాబా ఫరీద్ మరియు బెంగాల్‌కు చెందిన షా జలాల్ వంటి సూఫీ సన్యాసులు సామాజిక స్ఫూర్తిని తీర్చిదిద్దడంలో పరివర్తనాత్మక పాత్ర పోషించారు. వీరి బోధనలు నిస్వార్థ ప్రేమ, వినయం, మానవ సేవ మరియు దైవసన్నిధిలో అందరూ సమానులే అనే భావనను చాటిచెప్పాయి. వీరు స్థానిక ప్రజల భాషల్లోనే సంభాషిస్తూ, కులమతాలకు అతీతంగా అందరినీ ఆదరించారు. వారి ఖాన్ఖాలు (సూఫీ ఆశ్రమాలు) అన్ని వర్గాల ప్రజలు ఒకచోట చేరే ప్రేమ మందిరాలుగా మారి, సామాజిక సమైక్యతకు ప్రాథమిక వేదికలుగా నిలిచాయి. దైవప్రేమ, అంతర్గత శుద్ధి మరియు కరుణ అనే ఈ ఆధ్యాత్మిక సూత్రాలు నాటి భక్తి ఉద్యమంతో మమేకమై, సామాజిక వ్యత్యాసాలను తుడిచిపెడుతూ ఒక బలమైన నైతిక చట్రాన్ని నిర్మించాయి. ఆధ్యాత్మిక రంగంలోనే కాక, వాస్తుశిల్పం, భాష మరియు కళా రంగాలలోనూ ఇస్లామిక్ సంప్రదాయాలు భారతదేశాన్ని ఎంతగానో సుసంపన్నం చేశాయి. తాజ్ మహల్, కుతుబ్ మినార్, హుమాయున్ సమాధి వంటి అద్భుత కట్టడాలు పర్షియన్, మధ్య ఆసియా మరియు దేశీయ శైలుల అపూర్వ సంగమానికి నిదర్శనాలు. ఇవి ఉమ్మడి వారసత్వానికి సజీవ సాక్ష్యాలుగా నిలిచాయి. అలాగే, విభిన్న వర్గాలను అనుసంధానించే తీపి భాషగా 'ఉర్దూ' ప్రాణం పోసుకుంది. అమీర్ ఖుస్రో, మీర్ తఖీ మీర్, మీర్జా గాలిబ్ మరియు అల్లామా ఇక్బాల్ వంటి మహాకవులు ప్రేమ, ఐక్యత, మానవతా విలువలపై అద్భుతమైన సాహిత్యాన్ని అందించారు. ముఖ్యంగా అమీర్ ఖుస్రో సంగీతం, కవిత్వం మరియు భాషలో భారతీయ-పర్షియన్ అంశాలను మేళవించి సాంస్కృతిక సంశ్లేషణకు ప్రతీకగా నిలిచారు. రోజువారీ పండుగలు, ఆచారాలు కూడా ఈ సామరస్యానికి బలమైన పునాదులు వేశాయి. ఈద్-ఉల్-ఫితర్, (రంజాన్) ఈద్-ఉల్-అజ్హా (బక్రీద్) పండుగలు కేవలం మతాచారాలకే పరిమితం కాకుండా పరస్పర ఆప్యాయతలు, వంటల పంపిణీ, జకాత్ మరియు సదఖా వంటి దానధర్మాల ద్వారా సామాజిక సంక్షేమానికి తోడ్పడుతున్నాయి. వివిధ దర్గాల వద్ద నిర్వహించే 'లంగర్' (ఉచిత అన్నదాన సంప్రదాయం) ధనిక-పేద, మత భేదాలు లేకుండా అందరి ఆకలి తీరుస్తూ సమ్మిళిత భావనను చాటుతోంది. ఆధునిక భారత నిర్మాణంలోనూ ముస్లిం నాయకులు, మేధావులు ఈ ఉమ్మడి వారసత్వం నుంచే స్ఫూర్తి పొందారు. స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి మహనీయులు జాతీయవాదాన్ని గట్టిగా విశ్వసించారు. న్యాయం, సమానత్వం, సోదరభావం అనే ఇస్లామిక్ ఆదర్శాలు భారత రాజ్యాంగ లక్ష్యాలతో సంపూర్ణంగా ఏకీభవించాయి. సమకాలీన భారతదేశంలోనూ ఇస్లామిక్ సంప్రదాయాలు సామాజిక సమైక్యతకు తోడ్పడుతున్నాయి. ఇస్లాంలో చెప్పబడిన సామాజిక బాధ్యత, మానవ సేవ వంటి సూత్రాలు విపత్తులు, సంక్షోభ సమయాల్లో దేశప్రజలకు చేయూతనందిస్తున్నాయి. అజ్మీర్ షరీఫ్, నిజాముద్దీన్ దర్గా, హాజీ అలీ వంటి ఆధ్యాత్మిక కేంద్రాలు నేటికీ అన్ని మతాల విశ్వాసులను ఆకర్షిస్తూ మతసామరస్య వారధులుగా విరాజిల్లుతున్నాయి. ఖవ్వాలీలు, సాంప్రదాయ సంగీత రూపాలు ప్రజల హృదయాలను ఒకే వేదికపైకి చేరుస్తున్నాయి. బనారసీ చేనేత కళాకారులు, వివిధ సాంప్రదాయ హస్తకళల ద్వారా ముస్లిం సమాజం దేశ ఆర్థిక పురోగతికి, సాంస్కృతిక కొనసాగింపునకు నిరంతరం కృషి చేస్తోంది. వర్తమాన సమాజానికి ఈ చరిత్ర ఇచ్చే సందేశం అత్యంత స్పష్టం: భారతదేశంలో సోదరభావం అనేది కేవలం చట్టాల ద్వారా మాత్రమే కాక, మన ఉమ్మడి సంస్కృతి, జీవన విధానం ద్వారా నిలకడగా కొనసాగుతోంది. ఈ మహత్తర మిశ్రమ సంస్కృతి నిర్మాణంలో తమ పూర్వీకుల తోడ్పాటును స్మరించుకోవడం ప్రతి ఒక్కరికీ గర్వకారణం. ఈ సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించడం అంటే మన ఉమ్మడి విలువల్లో భాగస్వాములవడం, సమ్మిళితత్వ సంప్రదాయాలను కాపాడుకోవడం, మరియు భారతీయ జీవన విధానంలో అంతర్భాగమైన కరుణ, సహజీవనం అనే ఆదర్శాలను మరింత బలోపేతం చేయడమే. వైవిధ్యమే మన అసలైన బలం. పరస్పర గౌరవం, ఉమ్మడి మానవతా విలువల ఆధారంగా ప్రయాణం కొనసాగించాలి

## ఎస్ఐఆర్--2026 ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

తిరుపతి, ఆగస్టు 13 పల్లె వెలుగు :-ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్--2026) ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేయాలని ఈసీఐ కార్యదర్శి సంతోష్ కుమార్ దుబే అధికారులను ఆదేశించారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుంచి నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లాలో ఎస్ఐఆర్--2026 పురోగతిని వివరించారు. నోటీసుల జారీ, పంపిణీ, అభ్యంతరాలు, దరఖాస్తులు, విచారణలు, ఫారం--6, 7, 8 దరఖాస్తుల పరిష్కారాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంతోష్ కుమార్ దుబే సూచించారు. పెండింగ్ అంశాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణతో పరిష్కరించాలని, బీఎల్ఓల పనితీరును సూపర్‌వైజర్లు, ఈఆర్ఓలు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరుకు అవకాశం కల్పించడంతో పాటు అనర్హమైన నమోదులను నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు. పోలింగ్ స్టేషన్లలో కనీస వసతులు, సమాచార ప్రదర్శన, ఓటర్లకు అవసరమైన సమాచారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఎస్ఐఆర్--2026 ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, డీఆర్వో జి. నరసింహులు, ఆర్డీఓలు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




### జగనన్న మా గోడు వినండి...

# ప్లకార్డులతో డీఎస్సీ బాధితుల ఆవేదన.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. మాజీ




ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి డీఎస్సీ బాధితుల వినతిపత్రం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కర్నూలు పర్యటన సందర్భంగా ఓర్వకల్ విమానాశ్రయం వద్ద కోలాహలం నెలకొంది. ఓర్వకల్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న వైఎస్ జగన్‌కు పార్టీ నాయకులు, నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ న్యాయవాదులు ఘనస్వాగతం పలికారు. ఇదే సమయంలో డీఎస్సీ బాధితులు ఓర్వకల్ వద్ద ప్లకార్డులు చేతబూని, తమకు న్యాయం చేయాలంటూ "జగనన్న మా గోడు వినండి" అని నినాదాలు చేశారు.

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా పర్యటన నేపథ్యంలో పలువురు డీఎస్సీ బాధితులు ఓర్వకల్ విమానాశ్రయానికి భారీగా చేరుకున్నారు. డీఎస్సీ నియామకాల్లో జరిగిన అన్యాయాన్ని వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లేందుకు వారు వినతి పత్రాలతో సిద్ధమయ్యారు. "జగనన్న మా గోడు వినండి... మాకు న్యాయం చేయండి" అని రాసి ఉన్న ప్లకార్డులు పట్టుకుని తమ ఆవేదనను తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్సీ బాధితులు నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించారు. డీఎస్సీలో జరిగిన అన్యాయాన్ని జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా కోరుతూ వినతి పత్రాలను అందజేశారు. బాధితుల విన్నపాన్ని స్వీకరించిన



శిల్పా రవిరెడ్డి, వెంటనే ఆ వినతిపత్రాలను వైఎస్ జగన్‌కు అందజేసి, వారి సమస్య తీవ్రతను ఆయనకు క్షుణ్ణంగా వివరించారు. మరోవైపు, నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ న్యాయవాదుల విభాగం నాయకులు వైఎస్ జగన్‌కు ఘనంగా స్వాగతం పలికారు.

# ప్రజాక్షేమమే ధ్యేయం.. అభివృద్ధియే లక్ష్యం!

- కల్లూరు మండలంలో జోరుగా కూటమి 'ఇంటింటి ప్రచారం'
- నేర్వాడ, సల్కాపురం గ్రామాల్లో ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పర్యటన
- 2 ఏళ్ల పాలనలో మారిన గ్రామాల రూపురేఖలు: పాణ్యం ఎమ్మెల్యే వెల్లడి





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న "2 ఏళ్ల నమ్మకం -- సంక్షేమం -- అభివృద్ధి" కార్యక్రమం కల్లూరు మండలంలో పండుగ వాతావరణంలో సాగింది. పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి గురువారం మండల పరిధిలోని నేర్వాడ, సల్కాపురం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, ఇంటింటి ప్రచారాన్ని హోరెత్తించారు.

**గుమ్మం ముంగిటకే సంక్షేమ పథకాలు!**

గ్రామాల్లోని ప్రతి గడపకూ తిరిగిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి , ఈ రెండేళ్ల కూటమి పాలనలో లబ్ధిదారులకు అందిరిన సంక్షేమ ఫలాల జాబితాను, సాధించిన అభివృద్ధి మైలురాళ్లను ప్రజలకు వివరించారు. స్థానికులతో ప్రత్యక్షంగా మమేకమవుతూ.. వారి సమస్యలను ఓపిగ్గా అడిగి తెలుసుకున్నారు. అడిగిన వెంటనే పరిష్కారం చూపేలా అక్కడికక్కడే అధికారులకు సూచనలు జారీ చేశారు.

**మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం**

ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ ---

"ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పాలన సాగించడమే మా ప్రభుత్వ నైజం. గడిచిన రెండేళ్ల కాలంలో నేర్వాడ, సల్కాపురం గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించి పలు అభివృద్ధికార్యక్రమాలను పూర్తి చేశాం. రాబోయే రోజుల్లో మిగిలిన పనులను కూడా శరవేగంగా పూర్తి చేసి, ఈ గ్రామాలను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం."

**ప్రజాప్రతినిధులు, కార్యకర్తల కోలాహలం**

కూటమి శ్రేణులు, నేతల సమిష్టి భాగస్వామ్యంతో ఈ ప్రచార కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.

ప్రధాన నేతలు: ఏపీ కార్పొరేషన్ డైరెక్టర్, కల్లూరు మండల అధ్యక్షుడు రామాంజనేయులు, ఏపీ ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ రామ గిడ్డయ్య.

నేర్వాడ ప్రతినిధులు: మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కాంత మోహన్ రెడ్డి, జాఫర్.

సల్కాపురం ప్రతినిధులు: దేవేందర్ రెడ్డి, బతుకన్న, శేఖర్, మౌలాలి.

సమన్వయకర్తలు: క్లస్టర్ ఇంచార్జ్ మహానంది.

ఈ కార్యక్రమంలో కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులు, వేలాది మంది ఉత్సాహవంతమైన కార్యకర్తలు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# కొత్త రోడ్డు.. కొద్ది రోజులకే తారు లేచిపోయింది!

- ప్రారంభంలోనే పగుళ్లు.. లేచిపోతున్న తారు!
- ప్రజాధనం గుంతలోకి.. నాసిరకం రోడ్డు పనులపై మండిపడుతున్న ప్రజలు
- కోట్ల పనులకు కొద్ది రోజులేనా?
- హొళగుంద--ఆదోని రోడ్డుపై నాణ్యతపై అనుమానాలు..
- రహదారి పనులపై ప్రజల ఆగ్రహం..

**నాణ్యతపై అధికారుల పర్యవేక్షణ ఏదీ?**

హోళగుంద పల్లె వెలుగు ఆగస్టు : 13 ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న హొళగుంద--ఆదోని ప్రధాన రహదారి నిర్మాణ పనులు ప్రారంభమై కొద్ది రోజులు కూడా గడవకముందే రోడ్డుపై వేసిన తారు లేచిపోవడం విమర్శలకు దారితీస్తోంది. రహదారి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా? పనులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారా? అంటూ ప్రయాణికులు, స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కొత్తగా నిర్మిస్తున్న రహదారిపైనే తారు ఊడిపోతుండటంతో "కొత్త రోడ్డు ఎంతకాలం మన్నుతుంది?" అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజాధనం ఖర్చు చేసి నిర్మిస్తున్న రహదారి పనుల్లో నాణ్యత లోపిస్తే భవిష్యత్తులో రహదారి మళ్లీ దెబ్బతిని మరమ్మతుల పేరుతో అదనపు ప్రజాధనం ఖర్చయ్యే పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





గతంలో కూడా ఈ ప్రాంతంలోని రహదారుల ఆధునికీకరణపై సమస్యలు, జాప్యాలు వెలుగులోకి వచ్చాయి. హొళగుంద--హెబ్బటం మీదుగా ఆదోని వైపు వెళ్లే ప్రధాన రహదారి ఆధునికీకరణకు నిధులు మంజూరైన విషయంపై గతంలో వార్తలు వెలువడ్డాయి.

"రోడ్డు పనులు ప్రారంభించిన వెంటనే తారు లేచిపోవడం ఏమిటి? ఇలాంటి నాసిరకం పనులతో ప్రజలకు ఉపయోగమేంటి?" అని ప్రయాణికులు నిలదీస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే రహదారి పనులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చేయాలని, లోపాలు ఉంటే సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కొత్త రోడ్డు.. పాత నాణ్యతా? అనే అనుమానాలు రాకుండా అధికారులు ఇప్పటికైనా స్పందించి పనులను పునఃపరిశీలించాలని, నాణ్యతతో రహదారి నిర్మాణం పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# కడప అమీన్ పీర్ దర్గాలో వైభవంగా గంధ మహోత్సవం



కడప, ఆగస్టు 13 పల్లె వెలుగు :- ప్రముఖ సూఫీ పుణ్యక్షేత్రం కడప అమీన్ పీర్ దర్గాలో హజరత్ ఖ్వాజా సయ్యద్ షా అమీనుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సేనీ చిష్టి ఉల్ ఖాదరి ఉరుసు మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా తొలి రోజు గంధ మహోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా జరిగింది. దర్గా 11వ పీఠాధిపతి హజరత్ ఖ్వాజా సయ్యద్ షా ఆరీఫుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సేనీ చిష్టి ఉల్ ఖాదరి ఆధ్వర్యంలో ఈ వేడుకలు సాంప్రదాయబద్ధంగా సాగాయి. వైఎస్ఆర్ జిల్లా కడప నగరంలోని నకాష్ వీధి సమీపంలో ఉన్న ఈ పెద్ద దర్గాను దక్షిణ భారతదేశపు ఆజ్మీర్‌గా పిలుస్తారు. 1683లో బీదర్ నుండి కడపకు వచ్చిన హజరత్ ఖ్వాజా సయ్యద్ షా పీరుల్లా మహమ్మదుల్ హుసేనీ చిష్టీవుల్ ఖాద్రీ నాయబ్-ఎ-రసూల్ ఈ దర్గా మూలపురుషుడు. ఆయన శిష్యుడు నేక్ నామ్ ఖాన్ ఈ పవిత్ర స్థలాన్ని నిర్మించారు. పీరుల్లా పెద్ద కుమారుడు ఆరీఫుల్లా హుసేనీ కడప పీఠాధిపతిగా, చిన్న కుమారుడు అహమ్మద్ హుసేనీ నందలూరు పీఠాధిపతిగా బాధ్యతలు చేపట్టారు. నాటి నుండి వారసత్వంగా వస్తున్న ఈ పరంపరలో ప్రస్తుతం 11వ పీఠాధిపతిగా అరీఫుల్లా హుసేనీ కొనసాగుతున్నారు. 8వ పీఠాధిపతి హజరత్ ఖ్వాజా సయ్యద్ షా అమీనుల్లా మహమ్మద్ మహమ్మదుల్ హుసేనీ చిష్తివుల్ ఖాద్రీ భాషా పండితుడిగా, 9వ పీఠాధిపతి హజరత్ ఖ్వాజా సయ్యద్ షా పీరుల్లా మహమ్మద్ మహమ్మదుల్ హుసేనీ దర్గా అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించారు. మొత్తం 18 దర్గాలు ఉన్న ఈ ప్రాంగణంలో పీరుల్లా మాలిక్ హుసేనీ, ఆరీఫుల్లా హుస్సేనీ, దాదా ముర్షాద్ అమీనుల్లా హుసేనీ, హేదుల్లా హుసేనీ, అమీనుల్లా హుస్సేనీల ఉరుసులు వేర్వేరు మాసాల్లో జరుగుతాయి. కులమతాలకు అతీతంగా ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలతో పాటు దేశంలోని నలుమూలల నుండి, గల్ఫ్ దేశాల నుండి వేలాదిగా భక్తులు ఈ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కవిసమ్మేళనం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి

# అవయవ దానం మహాగొప్ప దానం

## రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలలో అవగాహన సదస్సు



రాజమహేంద్రవరం, ఆగస్టు 13 పల్లె వెలుగు :- ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్. రాజు అధ్యక్షతన అవయవ దానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో అవయవ దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మరణానంతరం అవయవాలను దానం చేయడం ద్వారా ఎనిమిది మందికి నూతన జీవితాన్ని అందించవచ్చని తెలిపారు. జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ ఎల్. శ్రీనివాస్ మాట్లాడుతూ జీవించి ఉన్నప్పుడు మూత్రపిండం, కాలేయం వంటి భాగాలను, బ్రెయిన్ డేత్ సంభవించినప్పుడు ఇతర అవయవాలను దానం చేయవచ్చని వివరించారు. ఆసక్తి గలవారు జీవవఖుఅఖుఅ.ఖుజా పోర్టల్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అనంతరం పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల నాటిక, అవయవ దాన ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. సర్జరీ విభాగపు విద్యార్థిని డాక్టర్ నిర్మల తన అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. శివప్రసాద్, ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ రమేష్, అనస్థీషియాలజీ విభాగాధిపతి డాక్టర్ సోఫియా, పీడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ మోహన్ చంద్రన్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ వి.వి. దుర్గాప్రసాద్, ఆరోగ్య కార్యక్రమాల సమన్వయాధికారి డాక్టర్ బి. శ్రీనివాస్ నాయక్, వైద్యులు, బోధన, బోధనేతర, పారిశుధ్య సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ఆగస్టు 15 నుండి సంగీత నృత్యోత్సవ సప్తాహం



రాజమహేంద్రవరం, ఆగస్టు 13 (పల్లె వెలుగు :- దినపత్రిక) గోదావరి గట్టున గల శ్రీ త్యాగరాజ నారాయణ దాస సేవా సమితి ఆడిటోరియంలో ఈనెల 15 నుండి 21 వరకు సంగీత నృత్యోత్సవ సప్తాహం నిర్వహిస్తున్నట్లు ద్వారం లక్ష్మీ అకాడమీ ఫర్ మ్యూజిక్ సర్వీసెస్ నిర్వాహకులు ద్వారం లక్ష్మి, వెంకట రమణ తెలిపారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్ట్, ఇందిరాగాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్, త్యాగరాజ నారాయణ దాస సేవా సమితి, ద్వారం లక్ష్మీ అకాడమీల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగుతాయని ప్రకటించారు. యువతకు భారతీయ సంస్కృతిపై అనురక్తి పెంచడమే దీని ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఆగస్టు 15న సాయంత్రం 5:30 గంటలకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు అభిభాషణంతో ఈ సప్తాహం ప్రారంభమవుతుంది. 16న ఇస్కాన్ చైర్మన్ సత్యగోపినాథ్ దాస్ హాజరవుతారు; శిష్టు మధుసూదన్ గాత్ర కచేరీతో పాటు నాట్యాచార్యులు సిహెచ్ అజయ్ కుమార్, సిహెచ్ శ్రీనివాస్ బృందంచే మహిషాసుర మర్దని కూచిపూడి నృత్యనాటిక ఉంటుంది. 17న విశ్రాంత ప్రధానాచార్యులు దోర్బల ప్రభాకర శర్మ ముఖ్య అతిథిగా, ఇందిరాగాంధీ నేషనల్ సెంటర్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ కెటివి రాఘవన్ ధార్మిక ఉపన్యాసకులుగా పాల్గొంటారు; పసుమర్తి శ్రీనివాస శర్మ బృందం భక్త ప్రహ్లాద యక్షగానాన్ని ప్రదర్శిస్తుంది. 18న నాట్యమయూరి అనిత పింజర్ల ముఖ్య అతిథిగా హాజరుకాగా, కె యోగీష్ బృందం వాద్య సమ్మేళనం, పసుమర్తి కుమారదత్త బృందం కుమార సంభవం యక్షగానం అందిస్తాయి. 19న మాజీ కార్పొరేటర్ ఏవి రమణ సమక్షంలో కార్తీక త్రివేణి, ద్వారం త్యాగరాజ్ గాత్ర కచేరీలు జరుగుతాయి. 20న యనమండ్ర శ్రీనివాస శర్మ పాల్గొనగా, కందుల లక్ష్మీ నరసమ్మ గాత్ర కచేరీ, కె స్వర్ణ బృందంచే మోహిని భస్మాసుర యక్షగానం ఉంటాయి. 21న సమాపనోత్సవానికి పగడాల ఆనంద్ తీర్థాచార్యులు, కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా విచ్చేస్తారు; అనంతరం విద్యాసాగర్ బంకుపల్లి గాత్ర కచేరీతో కార్యక్రమం ముగుస్తుంది

# ఉండవల్లి వద్ద సీడ్ యాక్సిస్ రోడ్డు ఫేస్-2, స్టీల్ బ్రిడ్జి ప్రారంభించిన సీఎం. చంద్రబాబు



అమరావతి, ఆగస్టు13 (పల్లె వెలుగు :- ఆంధ్రుల రాజధాని అమరావతి అభివృద్ధిలో మరో కీలక మైలురాయి ఆవిష్కృత మైంది. రాజధాని ప్రాంతంలో ఉండవల్లి వద్ద సీడ్ యాక్సిస్ రోడ్డు ఫేస్-2 మరియు స్టీల్ బ్రిడ్జిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ అమరావతి చరిత్ర, గత ప్రభుత్వ నిర్లక్ష్యం మరియు కూటమి ప్రభుత్వం చేపడుతున్న పునర్నిర్మాణ చర్యలను వివరించారు. శ్రీకాకుళం నుండి అనంతపురం వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు అమరావతి కేంద్రస్థానంలో ఉంటుందని, కృష్ణా నది ఒడ్డున రాజధాని ఉండటం వల్ల అన్నిప్రాంతాలకు సమన్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. 2015 జనవరిలో ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ ఇవ్వగా, రైతులు ఎలాంటి లిటిగేషన్లు లేకుండా కేవలం 58 రోజుల్లోనే స్వచ్ఛందంగా 34,000 ఎకరాలను ప్రభుత్వానికి అందించడం ప్రపంచ చరిత్రలోనే ఒక అరుదైన ఘట్టమని కొనియాడారు. సింగపూర్ ప్రభుత్వం ఉచితంగా మాస్టర్ ప్లాన్ అందించిందని, ఐకానిక్ భవనాల కోసం లండన్ సంస్థను సంప్రదించామని గుర్తుచేశారు. గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 'మూడు రాజధానుల' పేరుతో మూడు ముక్కలాట ఆడి అమరావతి నిర్మాణాన్ని పూర్తిగా అటకెక్కించిందని మండిపడ్డారు. నిర్మాణ సంస్థల ఒప్పందాలను రద్దు చేయకుండా ఇబ్బంది పెట్టడంతో, కూటమి ప్రభుత్వం వచ్చాక వాటిని టెక్నికల్ గా క్లోజ్ చేసి మళ్లీ టెండర్లు పిలవాల్సి వచ్చిందని తెలిపారు. గతంలో జరిగిన పనుల నాణ్యతను ఐఐటీ చెన్నై, హైదరాబాద్ నిపుణులతో పరీక్షించిన తర్వాతే పనులు ప్రారంభించినట్లు వెల్లడించారు. అధునాతన వసతులు: సీడ్ యాక్సిస్ రోడ్డును ఆనుకుని ఎలక్ట్రికల్, గ్యాస్, టెలిఫోన్ మరియు వాటర్ పైప్‌లైన్లు అన్నీ భూగర్భంలోనే (అండర్ గ్రౌండ్) ఉండేలా అత్యున్నత ప్రమాణాలతో ప్రణాళిక రూపొందించినట్లు మంత్రి పేర్కొన్నారు. వైసీపీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా, రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా అమరావతి రైతులు ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించారని, ఈ చారిత్రాత్మక నిర్మాణంలో పాలుపంచుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలిపారు.

--------------------------------------------

# రంపచోడవరంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ.. పాల్గొన్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్





రంపచోడవరం,ఆగస్టు13 (పల్లె వెలుగు :- దినపత్రిక)ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా పోలవరం జిల్లా కేంద్రమైన రంపచోడవరంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ఈ భారీ ర్యాలీలో పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్, ఓఎస్డీ జావలి, ఆర్డీవో కే.స్వాతి, డీఎస్పీ అశ్రఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి సుమారు 350 మీటర్ల పొడవైన జాతీయ జెండాతో సాగిన ఈ ర్యాలీ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, దేశభక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 14, 15 తేదీల్లో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, వారి చట్టాలు మరియు హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. అనంతరం 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'స్వర్ణాంధ్ర - 2047, విజన్ - 2047' సాధనలో భాగస్వాములు అవుతామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంజరపు దుర్గబాబు, మేరీ దంపతుల 19వ వివాహ వార్షికోత్సవం

## దివ్యాంగులకు విందు, యువతకు డ్రైవింగ్ లైసెన్సులు పంపిణీ



జగ్గంపేట, ఆగస్టు 13 (పల్లె వెలుగు :- దినపత్రిక) భవిత దివ్యాంగుల పాఠశాలలో మల్లిసాల గ్రామానికి చెందిన ఇంజరపు దుర్గబాబు, మేరీ దంపతుల 19వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు విందు భోజన కార్యక్రమం నిర్వహించారు. ఇదే వేడుకలో భాగంగా మల్లిసాల గ్రామానికి చెందిన యువకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులను పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సూచనల మేరకు ఈ సేవా కార్యక్రమాలను దుర్గబాబు దంపతులు సొంత ఖర్చులతో చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ అధ్యక్షులు ఎస్ ఏ గఫూర్ మాట్లాడుతూ దుర్గబాబు కుటుంబం తమ ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా మార్చుకున్నారని కొనియాడారు. గతంలో తాళ్లూరు గ్రామంలోని జి అయ్యన్న ఆలయానికి మైక్ సెట్, ఇన్వర్టర్ తో పాటు భవిత పాఠశాల విద్యార్థుల కోసం కంప్యూటర్ కూడా అందజేశారని గుర్తుచేశారు. దివ్యాంగ పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేయడం, యువతకు లైసెన్సులు పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం ఇంజరపు దుర్గబాబు మాట్లాడుతూ గతంలో మల్లిసాల గ్రామానికి చెందిన ఒక యువకుడు కారు ప్రమాదానికి గురైనప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాడని తెలిపారు. ఆ సంఘటనను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ప్రోత్సాహంతో గ్రామంలో డ్రైవింగ్ నేర్చుకునే ప్రతీ ఒక్కరికీ లైసెన్స్ ఇప్పించే బాధ్యతను చేపట్టినట్లు వివరించారు

# 325 అడుగుల జాతీయ జెండాతో తిరంగా వైభవ ర్యాలీ



జగ్గంపేట, ఆగస్టు 13 (పల్లె వెలుగు :- దినపత్రిక) స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జగ్గంపేటలోని సూర్య మహిళా జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో 325 అడుగుల భారీ జాతీయ జెండాతో తిరంగా వైభవ ర్యాలీ నిర్వహించారు. సూర్య విద్యాసంస్థల ఛైర్మన్ కొల్లమల్ల వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు, సబ్ ఇన్స్పెక్టర్ రఘునాధరావు, మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబుతో కలిసి కాలేజీ విద్యార్థులు భారీ జాతీయ జెండాను చేతబూని గ్రామంలో ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ఈ ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. జాతీయ పతాకం ప్రతి భారతీయుడి గౌరవమని, యువత దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులని పేర్కొన్నారు. రేపు జరగబోయే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లుమల్ల నవ జగన్, కొల్లుమల్ల రేణుక సౌజన్య, వెలిశెట్టి బుజ్జి, రాయి సాయి, వేములకొండ జోగారావు, నలమటి ఆనంద్, చిరంజీవి, పాల్ బాబు, కాలేజ్ ప్రిన్సిపాల్ గంటా శ్రీరామ ప్రసాద్, మంతెన వెంకట రమణ, దువ్వూరి పాలేశ్వరరావు, రామిశెట్టి విష్ణు, కాలేజ్ అధ్యాపక బృందం, సూర్య ఉమెన్స్ జూనియర్ కాలేజ్ మరియు ఝాన్సీ రాణి నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు

# పోతుల వీరాస్వామి వ్యాయామ కళాశాల స్థలాన్ని అప్పగించాలి




రాజమహేంద్రవరం, ఆగస్టు 13 (పల్లె వెలుగు :- దినపత్రిక) గోదావరి ఒడ్డున వైఎంవీఏ హాల్ సమీపంలో ఉన్న పోతుల వీరాస్వామి వ్యాయామ కళాశాల స్థలాన్ని తిరిగి అప్పగించాలని డిమాండ్ చేస్తూ క్రీడాకారులు, నిర్వాహకులు ఆందోళన చేపట్టారు. వ్యాయామ కళాశాల నిర్వాహకులు వారధి వెంకటరమణ మాట్లాడుతూ 1952లో స్థాపించిన ఈ కళాశాలలో ఏడు దశాబ్దాలుగా రెజ్లింగ్, బాక్సింగ్ క్రీడల్లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ స్థలంలో వైఎంవీఏకు చెందిన కొందరు అక్రమంగా భవనం నిర్మించారని, దాన్ని అడ్డుకున్న తమపై రౌడీలతో దాడి చేయించారని ఆరోపించారు. ప్రస్తుతం స్థలం లేకపోవడంతో ఆర్యాపురంలోని ఏబీ నాగేశ్వరరావు పార్కులో శిక్షణ ఇస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌ను కలసి వినతిపత్రం అందజేసినట్లు వివరించారు. క్రీడాకారుల తండ్రి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ ఉచితంగా బాక్సింగ్ శిక్షణ పొందిన తమ పిల్లలు ఇండో--నేపాల్ మ్యాచ్‌కు ఎంపికయ్యారని, స్థల ఆక్రమణ వల్ల ప్రతిభావంతుల భవిష్యత్తు దెబ్బతింటోందని తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి అక్రమ భవన నిర్మాణంపై విచారణ జరిపి క్రీడాకారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, శ్రీలక్ష్మి, మీసాల వీర్రాజు, వి సుబ్రహ్మణ్యం, సాయికిరణ్, అభిరామ్, నిఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వ్యాయామ కళాశాల స్థలాన్ని పునరుద్ధరించి క్రీడాకారుల శిక్షణకు సౌకర్యాలు కల్పించాలని వారు అధికారులను విజ్ఞప్తి చేశారు

# ఓటర్ల జాబితా సవరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



అమలాపురం, ఆగస్టు 13 (పల్లె వెలుగు :-దినపత్రిక) ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ-2026 ప్రక్రియలో అధికారులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్ మహేష్ కుమార్ హెచ్చరించారు. గురువారం అమలాపురంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అనిల్ చంద్ర పూనేఠా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 57,902 నోటీసులు జారీ చేశామని, 25 శాతం భౌతిక పంపిణీ పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. గడువు ముగిసిన విచారణలను వేగవంతం చేసేందుకు 40 మంది అదనపు ఏఈఆర్‌ఓలతో షెడ్యూల్ సిద్ధం చేశామని, రాబోయే రెండు మూడు రోజుల్లో డిజిటల్ వీడియో కాల్స్ విధానం ద్వారా పెండింగ్ విచారణలను పూర్తి చేస్తామని వెల్లడించారు. అనంతరం అధికారులతో జరిగిన సమీక్షలో 18 నుండి 19 ఏళ్ల యువతను ఓటర్లుగా నమోదు చేసేందుకు కళాశాలల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మిగిలిన నోటీసుల బట్వాడాను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, దరఖాస్తుల పరిష్కారంలో బ్యాంక్ పాస్ బుక్ లేదా పాస్‌పోర్ట్ వంటి ధృవీకరణ పత్రాలను పారదర్శకంగా అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై ఖోమ్ నైడియా దేవి, జిల్లా రెవెన్యూ అధికారి వి సుబ్బారావు, జిల్లా పరిపాలన అధికారిణి కె నాగలక్ష్మి, ఈఆర్వోలు ఎ సరళావతి, జి మమ్మీ, పి విజయభాస్కర్, డి రాంబాబు, కె సురేష్ కుమార్, జి వి సత్యనారాయణ మరియు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com